జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523



సంపుటి 12 సంచిక 247 విశాఖపట్నం | సోమవారం 24 మే 2021 | 8 పేజీలు | వెల : 5.00


# 26న రైతుల 'బ్లాక్‌డే'..

## ఐదుగురు ముఖ్యమంత్రుల మద్దతు



న్యూఢిల్లీ, మే 23, ప్రజాపాలన ప్రతినిధి: సాగు చట్టాలకు వ్యతిరేకంగా నిరవధిక ఉద్యమం చేస్తున్న రైతుల సంఘాలు ఈ నెల 26న 'బ్లాక్‌డే'కు పిలుపునిచ్చాయి. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా రైతులు నిరసనలు తెలపనున్నారు. 40 రైతు సంఘాలతో కూడిన సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) నేడు పిలుపునిచ్చింది. దీనికి 12 ప్రతిపక్ష పార్టీలు మద్దతు పలికాయి. అందులో ఐదుగురు ముఖ్యమంత్రులు ఉండడం గమనార్హం. 'ఎస్‌కేఎం ఇచ్చిన పిలుపునకు మద్దతు ప్రకటిస్తున్నట్టు ప్రతిపక్ష పార్టీలు సంయుక్తంగా ఓ ప్రకటన విడుదల చేశాయి. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు నూతన సాగు చట్టాలకు వ్యతిరేకంగా రైతులు చేపట్టిన శాంతియుత ఉద్యమం ఆరు నెలలు పూర్తిచేసుకున్న నేపథ్యంలో ఎస్‌కేఎం ఈ పిలుపునిచ్చింది. ఈ సంయుక్త ప్రకటనపై కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీ, మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడ, ఎన్‌సీపీ చీఫ్ శరద్ పవార్, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ (టీఎంసీ), మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్ధవ్ ధాకరే (శివసేన), తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ (డీఎంకే), ఝార?ండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ (జేఎంఎం) తదితరులు సంతకాలు చేశారు. వీరితోపాటు జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఫరూఖ్ అబ్దుల్లా (ఎన్‌సీ), ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేశ్ యాదవ్ (ఎస్పీ), తేజస్వీ యాదవ్ (ఆర్జేడీ), డి. రాజా (సీపీఐ), సీతారామ్ ఏచూరీ (సీపీఎం) సంతకాలు చేశారు.

# జూలైలో సీబీఎస్ఈ పరీక్షలు..?

## అధికారికంగా వెల్లడించనున్న కేంద్రం



న్యూఢిల్లీ,మే 23, ప్రజాపాలన ప్రతినిధి: సీబీఎస్ఈ పరీక్షలను నిర్వహించడానికే కేంద్రం మొగ్గు చూపింది. సీబీఎస్ఈ బోర్డు కూడా పరీక్షల నిర్వహణకే మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. పరీక్షలు నిర్వహణపై ఆదివారం కేంద్ర మంత్రుల కమిటీ భేటీ అయ్యింది. ఈ భేటీకి కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర విద్యాశాఖా మంత్రి పోఖ్రియాల్‌తో పాటు అన్ని రాష్ట్రాల విద్యాశాఖా మంత్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీబీఎస్ఈ 12 వ తరగతి పరీక్షల నిర్వహణకే వీరందరూ మొగ్గు చూపారు. కరోనా కారణంగా ఈ పన్నెండో తరగతి పరీక్షలు కొన్ని రోజుల క్రితం వాయిదాపడ్డాయి. సెకండ్ వేవ్ కారణంగా కూడా వాయిదా పడతాయన్న ప్రచారం జోరందుకుంది. ఈ ప్రచారానికి కేంద్ర ప్రభుత్వం అడ్డుకట్ట వేసింది. పరీక్షల నిర్వహణకే సీబీఎస్ఈ, కేంద్రం మొగ్గుచూపాయి. జూలైలో పరీక్షలు నిర్వహించడానికి బోర్డు సిద్ధమైనట్లు సమాచారం. ఈ నిర్ణయాన్ని కేంద్ర విద్యాశాఖా మంత్రి రమేశ్ పోఖ్రియాల్ జూన్ ఒకటో తేదీన అధికారికంగా ప్రకటించనున్నారు.

**రెండు పద్ధతులను సూచించిన బోర్డు...**

కేంద్ర ప్రభుత్వం ముందు సీబీఎస్ఈ రెండు పద్ధతులను ఉంచింది. అందులో మొదటిది పరీక్షల పద్ధతిని పూర్తిగా మార్చేయడం. కేవలం 1 గంటా 50 నిమిషాల వరకే పరీక్షను నిర్వహించాలని సూచించింది. ఇక రెండో పద్ధతి ఏంటంటే.. కేవలం ముఖ్యమైన సబ్జెక్టులపైనే పరీక్షలు నిర్వహించడం. మిగిలిన సబ్జెక్టుల విషయంలో ఇంటర్నల్ అసైన్‌మెంట్ ఆధారంగా మార్కులు నిర్ణయించండి. అన్ని రాష్ట్రాలు తమ తమ అభిప్రాయాలను వారం రోజుల వ్యవధిలో కేంద్రానికి తెలపాల్సి ఉంటుంది. పరీక్షలు ఏ ఫార్మెట్ ప్రకారం జరుగుతాయి? ఎప్పుడు జరుగుతాయి? విధి విధానాలపై కేంద్ర విద్యామంత్రి రమేశ్ ప్రోక్రియాల్ జూన్ 1న అధికారికంగా వెల్లడిస్తారు.

## ఏపీలో తగ్గుముఖం పడుతున్న కరోనా

అమరావతి: ఏపీలో కరోనా కేసులు తగ్గుముఖం పడుతు న్నాయి. గడిచిన 24 గంటల్లో రాష్ట్రంలో కొత్తగా 18,767 కరోనా కేసులు నమోదయ్యాయి. ఈ రోజు నమోదయిన కేసులతో కలిపి ఏపీలో 15,80,827కి కరోనా కేసులు చేరాయి. గడిచిన 24 గంటల్లో కరోనాతో 104 మంది మృతి చెందారు. ఇప్పటివరకు కరోనాతో రాష్ట్రంలో 10,126 మంది మృతి చెందారు. ప్రస్తుతం ఏపీలో 2,09,237 యాక్టివ్ కేసులున్నాయి. కరోనా నుంచి 13,61,464 మంది రికవరీ అయ్యారు. ఇక చిత్తూరు 15, పశ్చిమగోదావరి జిల్లాలో 13, విజయనగరం 11, విశాఖలో 9 మంది మృతి చెందారు.

# అండమాన్‌ను తాకిన నైరుతి రుతుపవనాలు



అమరావతి, మే 23, ప్రజాపాలన ప్రతినిధి: నైరుతి రుతుపవనాలు ఇప్పటికే అండమాన్, నికోబార్ దీవుల్లోకి ప్రవేశించినట్టు భారత వాతావరణ విభాగం తెలిపింది. ఆగ్నేయ బంగాళాఖాతంలోని చాలా ప్రాంతాలు, తూర్పు మధ్య బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాలు, అండమాన్ సముద్రం, అండమాన్ నికోబార్ దీవుల్లోకి శుక్రవారమే నైరుతి రుతుపవనాలు ప్రవేశించినట్లు ఐఎండీ తెలిపింది. తూర్పు మధ్య బంగాళాఖాతంలో ఈరోజు (శనివారం) అల్పపీడనం కొనసాగుతుంది, మరియు దీనికి అనుబంధంగా మధ్యస్థ ట్రోపోస్పిరిక్ స్థాయిల వరకు విస్తరించిన ఉపరితల ఆవర్తనం కూడా కొనసాగుతుందని, రాగల 6 గంటలలో ఇది వాయుగుండంగా బలపడుతుందని తెలిపింది. ఇది ఉత్తర-వాయువ్య దిశగా ప్రయాణించి బలపడి రేపటికి తుఫానుగా మారే అవకాశం ఉందని తెలిపింది. రానున్న 24 గంటల్లో ఇది మరింత బలపడి అతి తీవ్ర తుఫానుగా మారే అవకాశం ఉందని వాతావరణశాఖ పేర్కొంది.

(మిగతా 2లో..)

# వ్యాక్సిన్ కొరత భారత దేశాన్ని పట్టి పీడిస్తుంది




(వివరాలు 5లో..)

# విశాఖ పోర్టుకు చేరిన సింగపూర్ సాయం

## అత్యవసర ఆక్సిజన్ సిలిండర్లు మందులతో సింగపూర్ నుంచి విశాఖ చేరిన జలస్వ



విశాఖపట్నం,మే 23, ప్రజాపాలన ప్రతినిధి: కోవిడ్ సమయంలో మిత్ర దేశాల నుంచి భారత్‌కు అత్యవసర సేవలు అందుతున్నాయి. ముఖ్యంగా సింగపూర్ తదితర మిత్ర దేశాలు సముద్ర సేతు పేరుతో అత్యవసర మందులు, వైద్య పరికరాలు అందిస్తున్నాయి. అందులో భాగంగా ఐఎన్‌ఎస్ జలస్వ నౌక 18 క్రయోజనిక్ ఆక్సిజన్ ట్యాంకులు, 3650 ఆక్సిజన్ సిలిండర్లు, 39 వెంటిలేటర్లతో ఆదివారం విశాఖలోని తూర్పు నౌకాదళ కేంద్రానికి చేరింది. వీటితో పాటు కోవిడ్ మందులు కూడా మిత్ర దేశాలు అందించాయి. సముద్ర సేతు 2లో భాగంగా ఈ సేవలు భారత్‌కు చేరాయి.

# 'కృష్ణపట్నం ఆయుర్వేద మందుపై నివేదిక రావాల్సి ఉంది'

## రాష్ట్రంలో రెమ్‌డెసివిర్ ఇంజక్షన్ల కొరత లేదు:ఏకే సింఘాల్



అమరావతి,మే 23, ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వాస్పత్రుల్లో రెమ్‌డెసివిర్ ఇంజక్షన్లు అందుబాటులో ఉన్నాయని వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్ వెల్లడించారు. రాష్ట్రంలో రెమిడెసివిర్ ఇంజక్షన్ల కొరత ఉందని వస్తున్న వార్తల నేపథ్యంలో ఆయన ఈ మేరకు ప్రకటించారు. ప్రస్తుతం ప్రభుత్వాస్పత్రుల్లో 23,685.. ప్రైవేట్ ఆస్పత్రుల్లో 18,094 రెమిడెసివిర్స్ అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. అలాగే అన్ని జిల్లాలకు ఆక్సిజన్ సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 918 ఐసీయూ బెడ్స్ ఖాళీగా ఉన్నాయని ప్రకటన విడుదల చేశారు. ఇదిలా ఉంటే, రాష్ట్రంలో కొత్తగా 18,767 కరోనా కేసులు, 104 మరణాలు నమోదయ్యాయి. గడిచిన 24 గంటల్లో 20,109 మంది డిశ్చార్జ్ అయ్యారు. కాగా, రాబోయే మూడురోజులు ప్రభుత్వ ఉద్యోగులు, పాత్రికేయులకు వ్యాక్సినేషన్ కార్యక్రమం చేపట్టనున్నట్లు సింఘాల్ తెలిపారు. అలాగే కరోనాతో తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారుల వివరాలు సేకరిస్తున్నట్లు వెల్లడించారు. బ్లాక్ ఫంగస్‌కు అవసరమైన మందులను జిల్లాలకు సరఫరా చేస్తున్నామన్నారు. కృష్ణపట్నం ఆయుర్వేద మందుపై నివేదిక రావాల్సి ఉందని పేర్కొన్నారు.




# కరోనా వ్యాక్సిన్ బ్లాక్ లో వేయడానికి కారకులైన ప్రభుత్వ అధికారులను తక్షణమే సస్పెండ్ చెయ్యాలి:నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ



నరసరావుపేట, మే 23, ప్రజాపాలన ప్రతినిధి: లిస్థానిక నరసరావుపేటలోని కోవీషీల్డ్ మరియు కోవాక్సిన్ వ్యాక్సిలన్లు అధికారుల అండదండలతో ఒక ఆర్ ఎం పీ ప్రజల వద్ద ఇష్టానుసారంగా డబ్బులు అక్రమ వసూళ్ళకు పాల్పడి ప్రజలకు ప్రభుత్వం ఉచితంగా వేయవలసిన వ్యాక్సిన్ ను బ్లాక్ మార్కెట్ లో వేలకు వేలు ప్రజల వద్ద తీసుకొని వ్యాక్సిన్ వేస్తుంటే ప్రభుత్వ అధికారులు ఎంత గాఢమైన నిద్రలో ఉన్నారో అర్థమౌతుందని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు ధ్వజ మెత్తారు.ఈ సందర్భంగా డా.చదలవాడ మాట్లాడుతూ ఈ ఘటన వెనుకనున్న సూత్రధారులను పాత్రధారులను పోలీసులు తక్షణవే బహిరంగపర్చాలని ఇటువంటి వివత్కర వరిస్థితులలో ఈ ఘటనకు పాల్పడి కేంద్ర,ప్రభుత్వం ఉచితంగా ఇచ్చిన వ్యాక్సిన్లు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వంలో పని చేసే స్థానిక ఎమ్మెల్యేలు,అధికారులు కుమ్మక్కై బ్లాక్ మార్కెట్లో అమ్ముకోవటం సిగ్గుచేటు, ముఖ్యమంత్రి ఇప్పుడైనా కళ్ళు తెరిచి ఈ వ్యాక్సిన్ వంపిణీ సక్రమంగా పారదర్శకంగా కేంద్రాలలో వచ్చిన వ్యాక్సిన్లు ఎంత ? ఎంత మందికి ఆరోజు వ్యాక్సినేషన్ చేశారు అనేది సక్రమైన లెక్కలు నిర్వహించి ఎక్కడ ఇటువంటి అక్రమాలు జరగకుండా రాగద్వేషాలకు తావు లేకుండా బ్లాక్ మార్కెట్ కు వెళ్లకుండా కట్టడి చేసి ప్రజలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని నరసరావుపేటలో రేషన్ మాఫియా,కల్తీపాలు,నకిలీ శానిటైజర్లు ,కల్తీ నునెలు తదితర వ్యాపారాలకు అడ్డాగా మారడంతో యథేచ్చగా కరోనా వ్యాక్సిన్లను కూడా బ్లాక్ మార్కెట్ లో ప్రభుత్వ అధికారుల అండదండలతో ఎవరైతే అక్రమాలకు పాల్పడుతున్నారో వారికి స్థానిక ప్రభుత్వ పెద్దల హస్తం ఉంటుందనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు.

స్థానిక ఎమ్మెల్యేకి చిత్తశుద్ది ఉంటే ఈ ఘటనలో సూత్రధారులపై పాత్రధారులపై చర్యలు చేపట్టమని కలెక్టర్ ను కోరేవారేనని,అధికారులు తక్షణమే ఘటనలో నిందితులను అరెస్ట్ చేసి శిక్షించాలని కోరారు.

## లాక్ డౌన్ లో ప్రజలు సహకరించాలి:మాచర్ల రూరల్ ఎస్ ఐ ఉదయ లక్ష్మీ.



మాచర్ల, మే 23, ప్రజాపాలన ప్రతినిధి: మాచర్ల రూరల్ పరిధిలోని గ్రామ ప్రజలకు మాచర్ల రూరల్ ఎస్ఐ ఉదయలక్ష్మి విజ్ఞప్తి, చేశారు శనివారం ఎస్ఐ ఉదయలక్ష్మి విలేకరులతో మాట్లాడుతూ కరోనా వైరస్ కేసులు రోజు రోజుకు భారీగా పెరిగిపోతున్న తరుణంలో మాచర్ల రూరల్ పరిధిలోని గ్రామల ప్రజలు లాక్ డౌన్ సమయంలో బయటకు రావద్దని, మన మాచర్ల శాసనసభ్యులు ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి , మరియు మా అధికారుల ఆదేశాల మేరకు వచ్చే మూడు రోజులూ అనగా సోమవారం, మంగళవారం, బుధవారం, 24, 25, 26. ఈ మూడు తేదీలలో రూరల్ పరిధి నందు కుడా పూర్తి లాక్ డౌన్ విధించబడిందని తెలిపారు. రూరల్ పరిధిలోని గ్రామ ప్రజలు అందరు కుడా ఈ లాక్ డౌన్ కు సహకరించాలని, ఎవరు కుడా అనవసరంగా బయటకు రావద్దని, అత్యవసర పరిస్థితుల్లో తప్ప ఇతర సమయాలలో బయటకు రావద్దని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా మాస్క్ ధరించాలని, శానిటైజర్ ను అందుబాటులో ఉంచుకోవాలని, సామాజిక దూరం పాటిస్తూ తమ పనులను నిర్వహించుకోవాలని అధికారులు ఆదేశాల మేరకు లాక్ డౌన్ సమయంలో అనవసరంగా ద్విచక్ర వాహనం పై బయటకు వచ్చే వారికి జరిమానా విధించాండం జరుగుతుందని హెచ్చరించారు.

## పొన్నూరు నియోజకవర్గంలో చారిత్రాత్మక విజయానికి రెండేళ్లు

### ఘనంగా ఆనందోత్సవాల సంబరాలు



పొన్నూరు, ప్రజా పాలన ప్రతినిధి: పొన్నూరు నియోజకవర్గములో విజయ బావుటా ఎగురవేసి వై ఎస్ ఆర్ సి పి జెండాను రెపరెపలాడించిన మన పొన్నూరు శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య సరిగ్గా ఈ రోజుకు రెండు సంవత్సరాలు పూర్తయ్యాయని ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో వైకాపా శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్యను ఘనమైన సన్మానం తో అభినందనలు తెలిపారు. తొలుత శాసనసభ్యులు భారీ కేక్ కటింగ్ చేసి అందరికీ పంపిణీ చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు దుశ్శాలువాల తో నియోజకవర్గ పెద్ద బిడ్డను ఘనంగా సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. పార్టీ అభిమానుల సమక్షంలో కిలారి రోశయ్య పేరుపేరునా అందరినీ పలకరించి కుశల మడిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాద యాత్ర లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకిచ్చిన హామీలు, నవరత్నాలు అమలులో కృతార్థులయ్యారన్నారు.కరోనా మహమ్మారికి సరైన జవాబు తో ముందుకు నడుస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ బోనిగల వేణుప్రసాద్, షేక్ నాజర్, కొల్లేరు శ్రీనివాసరావు, ఆకుల వెంకటేశ్వరరావు,బోయిన శివ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఆనందయ్య కరోనా మందుపై డ్రగ్ మాఫియా గగ్గోలు: నారాయణ



నెల్లూరు: 60 వేల మందికి ఆయుర్వేద వైద్యుడు ఆనందయ్య కరోనా మందు ఇస్తే కేవలం ఒకే ఒక్కరికి షుగర్ లెవెల్స్ పెరిగితే డ్రగ్ మాఫియా గగ్గోలు పెడుతోందని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సీఎం జగన్ సహృదయంతో పరిశీలించి అందరికీ మందు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నెల్లూరుకి వెళ్లి ఆనందయ్యతో మాట్లాడిన తర్వాతే హైదరాబాద్‌కి వెళ్తానని నారాయణ తెలిపారు.

## చిన్న వయసు పెద్ద మనసు:కరాలపాటీ బిక్షాలు బ్రదర్స్





కారంపూడి, మే 23, ప్రజాపాలన ప్రతినిధి: కరోనా సమయంలో పేద వర్గాలకు అలాగే పేద కరోనా రోగుల కు ప్రెస్ క్లబ్ అందిస్తున్న సేవలు అమోహం వారు చేస్తున్న కృషి చేస్తున్న సేవలకు కరాలపాటీ బిక్షాలు బ్రదర్స్ నేను సైతం అంటూ పేద వర్గాలను ఆదుకునేందుకు ముందుకు వచ్చారు కరోనా సమయంలో బాధపడుతున్న కరోనా రోగులు అలాగే పేద వృద్ధులు లకు ఆహార పొట్లాలను పంపిణీ చేసి దయగల హృదయం ని చాటుకున్నారు సహజంగా పేద వర్గాలకు సాయం చేసే మనసున్న మనిషి కావడంతో ప్రెస్ క్లబ్ ఏర్పాటుచేసిన మహోన్నత కార్యక్రమం ఈ కార్యక్రమానికి తన వంతు పేదలకు సహాయం చేశారు ఈ విధంగా పేద వర్గాలకు సహాయం చేస్తున్న కరాలపాటీ బిక్షాలు బ్రదర్స్ కారంపూడి ప్రెస్ క్లబ్ ప్రత్యేకంగా అభినందించింది.

## రోగ నిరోధక శక్తిని పెంచే ఔషధాన్ని ప్రారంభించిన ఎంపీ లావు



గుంటూరు, మే 23, ప్రజాపాలన ప్రతినిధి: మినిస్ట్రీ ఆఫ్ ఆయుష్ ద్వారా ఆమోదించబడిన శ్రీనివాస విక్షర ఆయుర్వేదిక్ ప్రొడక్ట్స్ వారికి చెందిన ఆయుష్ కాత్ అనే రోగ నిరోధక శక్తిని పెంచే ఔషాదాన్ని నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు ఆ ప్రారంభించారు. గుంటూరు పట్టణంలోని ఎంపీ కార్యాలయంలో కంపెనీ సీఈఓ సుమన్ అధ్వర్యంలో ఎంపీ శ్రీకృష్ణ దేవరాయలు చేతుల మీదుగా ఈ రోగనిరోధక శక్తిని పెంచే టాబ్లెట్స్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. ' ఆయుష్ మినిస్ట్రీ ద్వారా గుర్తింపు పొందిన ఈ ఔషధాన్ని నార్త్ ఇండియా వైపు డ్రింక్ రూపంలో అధికంగా వాడుతూ ఉంటారు. డ్రింక్, పౌడెర్, టాబ్లెట్స్ రూపంలో అందుబాటులో ఉండే ఈ ఔషధాన్ని.. కరోనా పరిస్థితుల నేపథ్యంలో సీఈఓ సుమన్ గుంటూరు వాసులకు టాబ్లెట్స్ రూపంలో అందుబాటులోకి తీసుకొస్తున్నారు. అని అన్నారు. ఎటువంటి లాభాపేక్ష లేకుండా తయారీ ఖర్చుకే వారు అందించాలన్న నిర్ణయం పట్ల ఈ సంస్థ వారందరికీ ఎంపీ అభినందనలు తెలియజేసారు. కరోనా పరిస్థితుల్లో ఈ టాబ్లెట్స్ రోగనిరోధక శక్తిని పెంచుటకు దోహదపడతాయని వెల్లడించారు. దగ్గు, జలుబు, జ్వరం, శ్వాస సంబంధ వ్యాధులను ఎదుర్కోవటానికి ఈ ఔషధం ఉపకరిస్తుందని తెలిపారు. వీటిని జిల్లాలోని కోవిడ్ కేర్ సెంటర్ల సమీప ప్రాంతాల్లో స్టాల్స్ ఏర్పాటు చేసి వితరణ చేస్తున్నట్లు కంపనీ ప్రతినిధులు వెల్లడించారు.

## కరోనా వ్యాప్తిని నిరోధించటంలో వైసిపి ప్రభుత్వం విఫలం:బిజెపి పట్టణ అధ్యక్షులు రంగిశెట్టి



నరసరావుపేట, మే 23, ప్రజాపాలన ప్రతినిధి: నేడు మన రాష్ట్రంలో కరోనా మహమ్మారి వ్యాప్తిని నిరోధించటంలో వైసీపీ రాష్ట్ర ప్రభుత్వం విఫలమై,ప్రజల ఆర్థిక,ఆరోగ్య పరిస్థితులు అస్తవ్యస్తంగా మారాయని బిజెపి పట్టణ అధ్యక్షుడు రంగిశెట్టి రామ కృష్ణ అన్నారు. భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు పిలుపుమేరకు నరసరావుపేట బీజేపీ పట్టణ అధ్యక్షుడు రంగిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో మల్లమ్మసెంటర్ లోని బీజేపీ పట్టణ కార్యాలయంలో విఫల వైసీపీ ప్రభుత్వ పనితీరును,కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని దుర్వినియోగం చేసిన తీరును నిరసిస్తూ ఆదివారం పార్టీ శ్రేణులు నల్ల బాడ్జీలు ధరించి ప్లే కార్డ్స్ చేతబూని నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు రంగిశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల వైసీపీ ప్రభుత్వ పనితీరును ఎండగడుతూ, కరోనా వైరస్ బారిన పడిన ప్రజల ఆరోగ్య సంరక్షణ విషయంలో ఈ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని,బ్లాక్ మార్కెటును అరికట్టలేకపోవటం,ఆక్సిజెన్, ఇంజక్షన్లు,వెంటిలేటర్ ల కొరత,అంబులెన్స్ ల అక్రమ దోపిడీ, ప్రైవేటు ఆస్పత్రిలలో కరోనా వైద్యానికి ధరలు నియంత్రించలేకపోవటం మొదలగు వైఫల్యాలను ఎత్తి చూపుతూ విఫల వైసీపీ ప్రభుత్వ పనితీరును దుయ్యబట్టారు. ఈ నిరసన ప్రదర్శన లో పట్టణ ఉపాధ్యాక్షుడు తవ్వా మల్లికార్జున్,మైనార్టీ మోర్చా అధ్యక్షుడు బాషా,సిద్ధు అనంత బ్రహ్మాచారి,పట్టణ కార్యదర్శి శిఖినం అనిల్ ప్రభుదాస్,సత్తెనపల్లి శ్రీనివాస్, మరియు పట్టణ ప్రధాన కార్యదర్శి తాడువాయి సతీష్ పాల్గొన్నారు.

## డయల్ యువర్ ఎమ్మెల్యే లో పలు సూచనలు



పొన్నూరు, ప్రజాపాలన ప్రతినిధి:స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమానికి పలువురు స్పందించి కరోనా కట్టడి గురించి పలు సూచనలు చేశారు. పొన్నూరు పట్టణం మండలంలోని అన్ని గ్రామాల నుంచి అనేక మంది పాల్గొన్నారు. కరోనా కట్టడి విషయంలో ఇప్పటికే అధికారులు పోలీసులు కృషి ప్రసంసానియమంటూ మార్కెట్ లో ప్రజలు గుమిగూడి ఉండటం ప్రమాదానికి దారితీస్తుందన్నారు. దీన్ని మరింత కట్టుదిట్టం చేయాలని సూచించారు.లాక్ డౌన్ నెలాఖరు వరకు విధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ డి.పద్మనాభుడు, మున్సిపల్ కమిషనర్ పాయసం వెంకటేశ్వరరావు, ఎంపిడిఓ అత్తోట దీప్తి,డి.ఇ ఆకుల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# అండమాన్‌ను తాకిన నైరుతి రుతుపవనాలు

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం ఉత్తర-వాయువ్య దిశగా ప్రయాణిస్తూ ఈనెల 26వ తేదీ ఉదయానికి ఒడిస్సా-పశ్చిమబెంగాల్ తీరాలకు దగ్గరలోని ఉత్తర బంగాళాఖాతము ప్రాంతమునకు చేరుకుంటుందని వెల్లడించింది. అదే రోజు సాయంత్రానికి పశ్చిమ బెంగాల్, దానిని ఆనుకుని ఉన్న ఒడిస్సా, బంగ్లాదేశ్ తీరాల వెంబడి తీరం దాటే అవకాశం ఉందని పేర్కొంది.

**ఏపీలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచన**

దీని ప్రభావం తెలుగు రాష్ట్రాల్లో పరిమితంగా ఉండనుంది. ఈరోజు ఉత్తర కోస్తాంధ్రాలో ఉరుములు, మెరుపులుతో పాటు తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కొన్నిచోట్ల కురిసే అవకాశం ఉంది. రేపు, ఎల్లుండి ఉత్తర కోస్తాఆంధ్రాలో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2-4ళీ%జ% అధికంగా అక్కడక్కడ నమోదయ్యే అవకాశం ఉంది.

## చరిత్రలో ఎక్కడా లేని విధంగా రెడ్ల సంక్షేమానికి, అభివృద్ధికి కృషి:లీల శ్రీనివాసరెడ్డి



బాపట్ల, మే 23, ప్రజాపాలన ప్రతినిధి: చరిత్రలో ఎక్కడా లేని విధంగా రెడ్ల సంక్షేమానికి, అభివృద్ధికి కృషి చేసేందుకు నూతనంగా రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకు కృషిచేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి ని ఆదివారం బాపట్లలో బాపట్ల ఏఎంసీ వైస్ చైర్మన్ లీల శ్రీనివాసరెడ్డి ,కోమలి సర్పంచ్ శ్యామల నాగిరెడ్డి, భవనంవారిపాలెం నాయకులు మోదుగుల శంకర్ రెడ్డి, యువ నాయకులు చిరసాని వినయ్ కుమార్ రెడ్డి, పోతనకట్టవారిపాలెం సర్పంచ్ కోటేశ్వరరావు, జీ.ఎన్. పాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, పి.వి.పాలెం వైస్సార్సీపీ నాయకులు బోలాగని సుబ్బారావులు కలిసి హృదయపూర్వక ప్రత్యేక కృతజ్ఞతాభివందనలు తెలియజేశారు... రాష్ట్ర అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

## కరోనా వైరస్ కట్టడికి ప్రభుత్వం విధించిన కర్ఫ్యూ నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలి:చందోలు ఎస్ఐ శివయ్య



బాపట్ల, మే 23, ప్రజాపాలన ప్రతినిధి: కరోనా వైరస్ కట్టడికి ప్రభుత్వం విధించిన కర్ఫ్యూ నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని చందోలు ఎస్ఐ శివయ్య పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో పిట్టలవానిపాలెం మండలం పరిధిలోని రెడ్డిపాలెంలో అమలు అవుతున్న కర్ఫ్యూను ఆదివారం పోలీస్ సిబ్బందితో పర్శిలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కొవిడ్ నిబంధనలు పాటిస్తూ అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు తీసుకుంటే కరణాన్ని తరిమికొట్టొచ్చు అని ఎస్ఐ సూచించారు..

## నరసరావుపేట లో కరోనా వాక్సిన్ బ్లాక్ లో వేస్తూ పట్టుబడిన ఆర్ ఎం పి.



నరసరావుపేట, మే 23, ప్రజాపాలన ప్రతినిధి: నరసరావుపేట లో వ్యాక్సిన్ ప్రేవేటు దందా చేస్తూ పట్టుబడిన ఆర్ ఎం పి కోరుగుంట్ల శ్రీను.కోవాక్సిన్ 8 వైల్స్, కోవిశిల్డ్ 2 వైల్స్ లను అక్రమంగా నిల్వ ఉంచి అధిక ధరలకు విక్రయాలు చేస్తున్న రు.నరసరావుపేట లోని అరండల్ పేట లోని శ్రీనివాస్ క్యాటరింగ్ హొటల్ లో లభ్యం అయినట్లు కమిషనర్ తెలిపారు.ఒక్క డోస్ 2000 అక్రమంగా అమ్మకాలు.. మునిసిపల్ కమిషనర్ గారి ఆదేశాల మేరకు దాడులు చేసిన సచివాలయ సిబ్బంది. పోలీసులు కేసు నమోదు చేశారు.

## అక్సా మసీదుకు కార్యాచరణ కమిటి ఎన్నిక

వేటపాలెం, మే 23, ప్రజాపాలన ప్రతినిధి: వేటపాలెం మండల మార్కస్, అక్సా మసీదు రాబోయే 3 సంవత్సరాలకు అభివృధి, కార్యాచరణ కమిటిని ఎన్నుకోవడం జరిగిందని ముతవల్లి షేక్ పీర్ సాహెబ్ అన్నారు. ఈ సందర్భంగా పీర్ సాహెబ్ మాట్లాడుతూ ఆదివారం అక్సా మసీదులో గ్రామా పెద్దలు నిర్వహించిన సమవేశంలో ప్రెసిడెంట్ గా అక్రముల్లా, సెక్రెటరిగా కరిముల్లా (చుండురి రవి), వైస్ ప్రెసిడెంట్ గా ఇలాహి, జాయింట్ సెక్రెటరిగా షేక్ కరీమ్, ట్రాజరర్ గా ఇమ్రాన్ మరియు 6 గురు సభ్యలను ఎన్నుకోవడం జరిగింది. ఎన్నుకోబడిన కార్యవర్గం సభ్యులు అక్సా మసీదు అభివృధికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ అలి, షేక్ నాయబా, రాబ్బని, ఖాదర్, గఫార్, ఖలీల్, బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కి జీవితాంతం రుణపడి ఉంటాం

**బాధితుడు శంకరరావు భార్య**

**దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తునికి దాతలు గిరీష్ ,బాబు,ఆనంద్ 2 లక్షలు విలువ చేసే వెంటిలేటర్ అందజేత**

**గతంలో వీరికి ఎమ్మెల్యే గారి చొరవతో నెలకు రూ.10,000 పెన్షన్ అందజేత**

**శంకరరావు కుటుంబానికి టిడ్కో గృహం కూడా కేటాయింపు**

**ఈ కరోనా సమయంలో కూడా దాతలు ముందుకువచ్చి సహాకరించినందుకు వారికి అభినందనలు:ఎమ్మెల్యే డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి**







నరసరావుపేట, మే 23, ప్రజాపాలన ప్రతినిధి: నరసరావుపేట పట్టణంలోని 26వ వార్డుకు చెంది గత 15 సంవత్సరాలు గా మైలాటిస్ అనే దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్న చేజార్ల శంకరరావు అనే వ్యక్తికి స్థానిక శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అండగా నిలిచారు. వారి ఆర్థిక పరిస్థితి సరిగా లేనందున వారు ఎమ్మెల్యే ని సంప్రదించగా ఎమ్మెల్యే తాను స్వతహాగా సహాయం చేసి మరికొంత మంది దాతలచే ఆర్థికంగాను మరియు గతంలో వీరికి అవసరమైన వెంటిలేటర్ ను అందజేశారు. అదే విదంగా వైస్సార్సీపీ ప్రభుత్వం ఏర్పాటైన తదుపరి ఎమ్మెల్యే సిఫార్సు మేరకు వీరికి దీర్ఘకాలిక వ్యాధులకు వచ్చే 10,000 రూపాయల పింఛను వారికి ఇంటికి వెళ్లిఎమ్మెల్యే, ఆర్డీఓ,ఎమ్మార్ ఓ అందజేశారు. ఈ నేపథ్యంలో నేడు గతంలో ఇచ్చిన వెంటిలేటర్ పాడైపోయిన తరుణంలో కొత్త వెంటిలేటర్ కావాలని అభ్యర్థన మేరకు ఎమ్మెల్యే చొరవతో గిరీష్ సర్జికల్స్ అధినేత గిరీష్ ,భవాని సర్జికల్స్ అధినేత బాబు , ఆనంద్ ముందుకు వచ్చి 2 లక్షలు విలువ చేసే వెంటిలేటర్ ను వారికి అందజేశారు. ఈ సందర్భంగా శంకరరావు భార్య మాట్లాడుతూ ఎమ్మెల్యే డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కి జీవితాంతం ఋణపడివుంటామని కృతజ్ఞతలు తెలిపారు. వీరికి టిడ్కో గృహసముదాయంలో ఒక గృహం కేటాయించామని, ఇటువంటి వారికి సహాయం చేస్తే ఆ భగవంతుడు మనల్ని చల్లగా చూస్తారని కావున దాతలు ముందుకు వచ్చి ఇటువంటి వారికి సహకారం అందించాలని పిలుపునిచ్చారు ఎమ్మెల్యే డా.గోపిరెడ్డి . ఈ కరోనా కష్ట కాలంలో ముందుకు వచ్చి సహాయం అందించినందుకు దాతలకీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటుగా దాతలు గిరీష్ , బాబు ,ఆనంద్ , వైస్సార్సీపీ నాయకులు కురుగుంట్ల కోటిరెడ్డి ,కాకుమాను కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## పోలీసులకు ఫేస్ షీల్డ్‌లు అందజేత

పొన్నూరు, ప్రజా పాలన ప్రతినిధి: లయన్స్ క్లబ్ ఆఫ్ పొన్నూరు నిదుబ్రోలు వారు పొన్నూరు పట్టణ,రూరల్ పోలీస్ స్టేషన్ లలో పోలీసులకు, సిబ్బందికి ఆదివారం " ఫేస్ షీల్డ్ " లు అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమములో లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ కోట శ్రీనివాససరావు మాట్లాడుతూ కరోనా నియంత్రణ లో పోలీసులు సమాజానికి ఎంతో మేలు చేస్తున్నారన్నారు. క్లబ్ నేతలు మేళం కృపానందం, బి.ఎల్.ఎన్ రెడ్డి , జాలాది యానది రావు , జిగిని బాలాజి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీతిరుపతమ్మ దేవస్థానం వారిసహకారంతో30పడక ల ఐసోలేషన్ సెంటర్ ప్రారంభించడానికి సన్నాహాలు

పెనుగంచిప్రోలు, మే 23, ప్రజాపాలన ప్రతినిధి: కృష్ణాజిల్లా కలెక్టర్ శ్రీ ఇంతియాజ్, జగ్గయ్యపేట శాసనసభ్యులు ప్రభుత్వ విప్ శ్రీ సామినేని ఉ దయభాను,ఆదేశాలతో కృష్ణా జి ల్లా పెనుగంచిప్రోలు మండల కేంద్రం లో 30 పడకల కోవిడ్ కేర్ ఐసోలేషన్ సెంటర్ ను శ్రీ లక్ష్మీ తిరుపత మ్మ దేవస్థానం వారి ఆధ్వర్యంలో ప్రారంభించేందుకు యుద్ధ ప్రాతిపదికన సన్నాహాలు జరుగుతున్నాయి, పెనుగంచిప్రోలు మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ శ్రీమతి వేల్పుల పద్మ కుమారి, మండల పరిషత్ అ భివృద్ధి అధికారి శ్రీ బొల్లా.రాజు , మండల తాసిల్దార్ శ్రీమతి షాకీర్ నిషా బేగం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్, ఆలయ ఏఈవో జంగం శ్రీనివాసరావు, ఆలయ ఏ ఈ రాజు, పెనుగంచి ప్రోలు గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ శ్రీ వేల్పుల రవి కుమార్, ఈ ఓ పి ఆర్ డి పద్మావతి, గ్రామ సచివాల యం కార్యదర్శి రామకృష్ణ, హై స్కూల్ ఉ పాధ్యాయు లు ముక్కా సత్యనారాయణ, ఈరోజు ఐసొల్యూషన్ కేంద్రంని పరిశీలించారు.




PAY BACK TO SOCIETY SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao
DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046
7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111

Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

ప్రజాపాలన

సంపాదకీయం

సోమవారం 24, మే 2021

# ఇజ్రాయిల్ దురాక్రమణకు అంతం పలకాలి

స్వయం నిర్ణయాధికారం కోసం పాలస్తీనియన్లు జరిపే పోరాటం ప్రపంచంలోకెల్లా అత్యంత సుదీర్ఘమైన జాతీయ విముక్తి పోరాటం. ఏడు దశాబ్దాలుగా ఇది కొనసాగుతోంది. 1967 ముందు నాటి ఇజ్రాయిల్ సరిహద్దుల పొడవునా పాలస్తీనా స్వతంత్ర దేశం ఏర్పడే వరకు ఈ పోరాటానికి అంతం లేదు. జెరూసలెంలో పాలస్తీనియన్లపై ఇజ్రాయిల్ దాడులు, గాజాపై ఇజ్రాయిల్ దురాక్రమణలను వేర్వేరు యాదృచ్ఛిక ఘటనలుగా చూడరాదు. ఇవి, గాజా, వెస్ట్ బ్యాంక్ లోని ఆక్రమిత ప్రాంతాల్లో ఇజ్రాయిల్ పాల్పడుతున్న సుదీర్ఘ యుద్ధంలో భాగమే. 1967కి ముందు ఇజ్రాయిల్ సరిహద్దు ల్లోని అరబ్–పాలస్తీనియన్లపై అణచివేతలో భాగమే. ప్రస్తుతం జరుగుతున్న హింసాకాండ – ఆ ఆక్రమణ చరిత్రలో, సెటిలర్ల వలసవాదంలో, జాతుల ప్రక్షాళనలో, ఆక్రమిత భూభాగాల్లో వర్ణ వివక్ష ప్రభుత్వాన్ని నెలకొల్పడంలో ఒక అధ్యాయమే. తూర్పు జెరూసలెం లోని షేక్ జారా ప్రాంతంలో జరుగుతున్నది...1948 నుండి అక్కడ నివాసముంటున్న పాలస్తీనా కుటుంబాలను వెళ్ళగొట్టే ప్రయత్నమే. పాలస్తీనియన్ల ఇళ్లను, వారి భూములను లాక్కోవడం ద్వారా ఆనాడు ఇజ్రాయిల్ స్థాపించబడింది. మితవాద యూదు పార్టీలు అధికారంలోకి రావడం, బెంజమిన్ నెతన్యాహు నేతృత్వంలో వరుసగా మితవాద ప్రభుత్వాలు రావడంతో పాలస్తీనియన్లను లక్ష్యంగా చేసుకుని వర్ణ వివక్ష, జాతి వివక్ష విధానాలు అనుసరించడం ఉధృతమయ్యాయి. ఇజ్రాయిల్‌లో నాల్గోసారి ఎన్నికలు జరిగి కొత్త ప్రభుత్వం ఏర్పడకపోయినా ప్రస్తుత దాడులు, హింసాకాండ కొనసాగుతూనే వున్నాయి. షేక్ జారాలో మితవాద సెటిలర్ల గ్రూపులు వారి సాయుధ రక్షకులతో, పోలీసుల సాయంతో అక్కడ గల పాలస్తీనా కుటుంబాలను ఖాళీ చేయించడానికి ప్రయత్నిస్తున్నాయి. దీన్ని పాలస్తీనియన్లు గట్టిగా ప్రతిఘటిస్తున్నారు. రంజాన్ ప్రారంభంలో, డమాస్కస్ గేటుకు సమీపంలో పాలస్తీనియన్లు కలుసుకునే ప్రాంతాన్ని ఇజ్రాయిల్ అధికారులు మూసివేశారు. ప్రపంచం లోని ముస్లింల పవిత్ర ఆరాధనా స్థలాల్లో మూడవ దిగా భావించే అల్ అక్సా మసీదుగల టెంపుల్ మౌంట్‌కు వెళ్ళే దారిలో ఈ ప్రాంతం వుంటుంది. మే 7వ తేదీన మసీదు ఆవరణలో నిరసన తెలియచేస్తున్న వారిపై సాయుధ పోలీసులు బాష్పవాయు గోళాలను, స్టన్ గ్రెనేడ్లను, రబ్బర్ బుల్లెట్లను ప్రయోగించడంతో మొత్తంగా పాలస్తీనియన్లలో తీవ్ర ఆగ్రహం చెలరేగింది. ఈ దాడిలో వందలాదిమంది గాయపడ్డారు. ఇజ్రాయిల్ వ్యాప్తంగా పట్టణాల్లో పాలస్తీనియన్ అరబ్బులు నిరసన వ్యక్తం చేశారు. దాంతో మితవాద యూదు మురాలు, పోలీసులు తీవ్ర స్థాయిలో హింసకు పాల్పడ్డారు. ఈ దాడులకు ప్రతిగా గాజా లోని హమాస్ పాలకులు తూర్పు జెరూసలెంను, టెంపుల్ మౌంట్ ప్రాంతాన్ని వీడి వెళ్ళాల్సిందిగా ఇజ్రాయిల్ బలగాలకు అల్టిమేటమ్ జారీ చేశారు. ఈ డిమాండ్‌ను పెడచెవిన పెట్టడంతో వారు గాజా నుండి రాకెట్ దాడులకు పాల్పడ్డారు. గత 15 ఏళ్ళ నుండి ఈజిప్ట్ సాయంతో ఇజ్రాయిల్ గాజా ప్రాంతాన్ని దిగ్బంధించింది. అప్పటి నుండి 19 లక్షల మంది పాలస్తీనియన్లు నివాసముంటున్న ఈ ప్రాంతం నుండి ఇజ్రాయిల్ బలగాలను ఉపసంహరించుకుంది. అయినప్పటికీ 2008, 2014ల్లో గాజాపై మళ్లీ ఇజ్రాయిల్ వైమానిక దాడులకు తెగబడింది. 2014 యుద్ధంలో 2300 మంది పాలస్తీనియన్లు మరణించారు. వీరిలో చాలామంది సామాన్యులే. 18 వేలకు పైగా ఇళ్ళు నేలమట్టమయ్యాయి. ప్రస్తుతం 9 రోజుల నుండి (మే 19 నాటికి) గాజాపై బాంబు దాడులు కొనసాగుతున్నాయి. 227 మంది మరణించారు. వీరిలో 64 మంది పిల్లలు, 38 మంది మహిళలు వున్నారు. క్షిపణులు, బాంబులతో ఇజ్రాయిల్ జరుపుతున్న దాడుల బీభత్సాన్ని చూసి యావత్ ప్రపంచం దిగ్భ్రాంతి చెందింది. దేన్నీ మినహాయించడం లేదు. నివాస భవనాలతో పాటు అంతర్జాతీయ మీడియా కార్యాలయాలు వున్న భవనాన్ని కూడా నేలమట్టం చేశారు. గాజా లోని ఏకైక కోవిడ్ టెస్టింగ్ ల్యాబ్‌ను కూడా ఈ దాడుల్లో ధ్వంసం చేశారు. రాకెట్ దాడులకు ఇజ్రాయిల్‌లో 12 మంది మరణించారు. కాల్పుల విరమణ పాటించాలంటూ చేసిన విజ్ఞప్తులను ఇజ్రాయిల్ తిరస్కరించింది. తామనుకున్న లక్ష్యాలు, ప్రయోజనాలు నెరవేరే వరకు దాడులు కొనసాగుతాయని ప్రకటించింది. అమెరికా మద్దతు తోనే ఇజ్రాయిల్ ఈ నేరపూరితమైన విధానాలు, దురాక్రమణలను కొనసాగించగలుగుతోంది. అధ్యక్షుడు ట్రంప్ హయాంలో జెరూసలెం (ఆక్రమిత ప్రాంతంగా ఐక్యరాజ్య సమితి గుర్తించిన సమయంలో)ను ఇజ్రాయిల్ రాజధానిగా అమెరికా గుర్తించింది. పైగా ఆక్రమిత ప్రాంతాల్లో అక్రమంగా యూదులు ఏర్పాటు చేసుకున్న ఇళ్ళు చట్టబద్ధమేనని కూడా ట్రంప్ దుస్సాహసంతో ఒక ప్రకటన జారీ చేశారు. ఇజ్రాయిల్ ప్రభుత్వానికి ఇచ్చే మౌలిక మద్దతు నుండి అధ్యక్షుడు బైడెన్ కూడా పక్కకి మళ్లలేదు. తాజా హింస ప్రారంభం కావడానికి కొద్ది రోజుల ముందే, ఇజ్రాయిల్‌కు అత్యంత కచ్చితత్వంతో పని చేసే 73.5 కోట్ల డాలర్లు విలువ చేసే ఆయుధాల అమ్మకాన్ని బైడెన్ ప్రభుత్వం ఆమోదించింది. ప్రస్తుతం గాజాలో దాడులకు ఆ తరహా ఆయుధాలే ఉపయోగిస్తున్నారు. ఇప్పటివరకు నాలుగు సార్లు భద్రతా మండలి సమావేశమైనా ఈ సంక్షోభంపై ఒక్క ప్రకటన జారీ చేయడానికి కూడా అమెరికా అనుమతించలేదు. కాల్పుల విరమణ పాటించాల్సిందిగా ఈ నెల 17న బైడెన్ పిలుపిచ్చారు. ఈ దాడులకు అంతం పలకడానికి ముందుగా గాజాలో తన దురాక్రమణ ప్రణాళికలు అమలు చేసుకోవడానికి ఇజ్రాయిల్‌కు గడువివ్వడమే అమెరికా ఎత్తుగడగా కనిపిస్తోంది. అమెరికాకు సన్నిహితంగా వుండే జోర్డాన్, యుఎఇ, సౌదీ అరేబియా వంటి అరబ్ దేశాలు ఎప్పటి నుండో పాలస్తీనా ప్రయోజనాలను త్యజించాయి. కేవలం మెచ్చుకోలు కబుర్లు చెప్పడం మినహా మరేమీ చేయడం లేదు. ఇటువంటి క్లిష్టతరమైన వాతావరణంలో, పాలస్తీనా ప్రజలు ఈసారి గొంతెత్తి నిరసన తెలియచేశారు. ఈసారి కొత్త అంశం ఏమంటే, ఇజ్రాయిల్‌లో నివసించే పాలస్తీనియన్లు పెద్ద సంఖ్యలో బయటకు వచ్చి షేక్ జారా వాసులకు తమ సంఘీభావాన్ని తెలియచేశారు. అల్ అక్సా మసీదుపై దాడిని తీవ్రంగా నిరసించారు. అఖా, లిద్దా, రమేలా, హైఫా వంటి నగరాలు, ఇతర ప్రాంతాల్లో పాలస్తీనా యువత వీధుల్లోకి వచ్చారు. యూదు దురహంకార మూకలు, పోలీసుల చేతుల్లో వారు హింసను ఎదుర్కొన్నారు. మతోన్మాద హింస ప్రబలింది. కొన్ని పట్టణాల్లో అయితే ఇజ్రాయిల్ ఆర్మీని కూడా రంగం లోకి దించాల్సి వచ్చింది. రెండవ తరగతి అరబ్ పౌరులపై యూదు జాత్యహంకార ప్రభుత్వం లోని అంతర్గత వైరుధ్యాలు బయటపడ్డాయి. ఇజ్రాయిల్‌లో నివసించే పాలస్తీనా పౌరులు గతంలో గాజాపై దాడి జరిగిన సందర్భాల్లో ఎలాంటి నిరసనల్లోనూ పాల్గొనలేదు. కానీ ఈసారి అన్ని ప్రాంతాల్లో పాలస్తీనియన్లు జరిపిన దేశవ్యాప్త నిరసనల్లో వారు కూడా భాగమయ్యారు. వెస్ట్ బ్యాంక్‌లో సార్వత్రిక సమ్మె జరిగింది. అక్కడ ఇజ్రాయిల్ బలగాలు జరిపిన దాడుల్లో 12 మందికి పైగా పాలస్తీనియన్లు మరణించారు. మితవాద నెతన్యాహు ప్రభుత్వంతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్న మోడీ సర్కార్ ప్రస్తుత దాడులు, హింసాకాండ అధ్యాయంలో అమెరికా వైఖరినే అనుసరిస్తోంది. ఇజ్రాయిల్‌తో విస్తృతమైన భద్రతా, మిలటరీ సంబంధాలు వున్నందున మోడీ ప్రభుత్వం పాలస్తీనా అంశంపై గత వైఖరులకు భిన్నంగా వ్యవహరిస్తోంది. మే 16న జరిగిన భద్రతా మండలి సమావేశంలో తక్షణమే ఉద్రిక్తతలు తగ్గించాలని పిలుపిచ్చింది. కానీ కాల్పుల విరమణ జరపాలని కోరలేదు. ఇజ్రాయిల్‌పై గాజా రాకెట్ దాడులను ఖండిస్తూ ఇజ్రాయిల్ దూకుడు చర్యలను ప్రతీకార దాడులుగా అభివర్ణించింది. పాలస్తీనా ప్రయోజ నాలు, రెండు దేశాల ఏర్పాటు పరిష్కారానికి చాలా అస్పష్టమైన రీతిలో మద్దతిచ్చింది. కానీ, తూర్పు జెరూసలెంను పాలస్తీనా రాజధానిగా పేర్కొనలేదు. 2017 లోనే మోడీ ప్రభుత్వం దీన్ని వదిలివేసింది. బిజెపి–ఆర్ఎస్ఎస్ మాదిరిగా కాకుండా, భారతదేశం లోని ప్రజాస్వామ్య రాజకీయ శక్తులు ఎల్లప్పుడూ పాలస్తీనా స్వాతంత్ర్య పోరాటానికి మద్దతిస్తూనే వస్తున్నాయి. ఇది, మన స్వాతంత్ర్య పోరాట వారసత్వం. పాలస్తీనియన్లకు భారత ప్రజలు సంఘీభావాన్ని ప్రదర్శించే సమయం ఇది. కరోనా మహమ్మారి రెండో దశ పెచ్చరిల్లుతు న్నందున మన సంఘీభావాన్ని వీధుల్లోకి వచ్చి తెలియ చేయలేక పోతున్నాం. ప్రపంచ వ్యాప్తంగా ఇటువంటి సంఘీభావ ప్రదర్శనలు చోటు చేసుకుంటున్నాయి. అయితే, ఇతర సాధ్యమైన అన్ని రీతుల్లో మన మద్దతు, సంఘీభావం వెలిబుచ్చాల్సిన అవసరం చాలా వుంది. స్వయం నిర్ణయాధికా రం కోసం పాలస్తీనియన్లు జరిపే పోరా టం ప్రపంచంలోకెల్లా అత్యంత సుదీర్ఘమైన జాతీయ విముక్తి పోరాటం. ఏడు దశాబ్దాలుగా ఇది కొనసాగు తోంది. 1967కి ముందు నాటి ఇజ్రాయిల్ సరిహద్దుల పొడవునా పాలస్తీనా స్వతంత్ర దేశం ఏర్పడే వరకు ఈ పోరాటానికి అంతం లేదు.

## ఆదునిక యంత్రాలతో, మిషన్లతో పతనమైన కులవృత్తులు

ఆదునీకరణ పేరుతో కులవృత్తులు అడుగంటి పోయాయి.ఆదునీకరణ పేరుతో పచ్చని పల్లెల ముఖచిత్రాలు మారిపోయాయి.నూతన యంత్రాలు రావడంతో పల్లెలు పాడైపోయాయి.ప్రాచీన కాలంలో పల్లేతల్లి మట్టివాసనతో రోగాలు నయమయ్యేవి.ఆదునీకరణ పేరుతో ఎన్నో యంత్రాలు,యంత్ర పరికరాలు అందుబాటులోకి వచ్చాయి.వీటి రాకతో మనిషికి డబ్బు మీద వ్యామోహం పెరిగింది.ధనార్జనకు అలవాటు పడ్డ మనుషులకు ఇచ్చే విలువ కన్న డబ్బుకు ఇచ్చే విలువ ఎక్కువైంది.ఆనాడు గ్రామాలలో వడ్లు దంచడం,మట్టితో కుండలు చేయడం,కట్టెలతో వివిధ రకాల తలుపులు,కిటికీలు చేయడం,ఈవిధంగా ఆనాడు గ్రామాలో ప్రతి కులానికి ఓకులవృత్తి ఉండేది.చాకలి,మంగలి,గొల్ల%ఽ%కురువ,గౌండ్లు,వడ్ల,కమ్మరి కుమ్మరి,తెలుగు(ముదిరాజ్)ముస్లింలు,రెడ్డి,మాల,మాదిగ,ఉప్పరి(సాగర),వైశ్యులు,ఇంకా మొదలగు కులాల వారు కులవృత్తులతో జీవించేవారు.కానీ ఈరోజు ఆపరిస్థితిలేదు.మనుషులతోపదిరోజులలో చేసే పనిని మిషన్లు పదిగంటలో చేస్తున్నాయి.అలాంటపుడు మనుషులకంటే మిషన్లకే ఆదరణ పెరిగింది.చెప్పులు కూడా ఆనాడు చేతులతో తయారు చేసేవారు . ఈరోజు ఒకేరోజు వేలజతల చెప్పులు తయారు చేస్తున్నారు.మరి అలాంటపుడు “కులవృత్తులకు కూడు పెట్టేదెవరు” అదే గౌండ్ల విషయం చూస్తే ఒకనాడు “గీతాకార్మికుని ఇల్లు కమ్మని కల్లు వాసనతో గుబాళించేది”మరి ఈనాడు గీతాకార్మికుని బతుకు దినదిన గడంగా మారింది.ఉపాదిలేక పస్తులతో బతుకు జీవుడా అని నెట్టుకొస్తున్నారు .ఏదిఏమైన యంత్రాల రాకతో కులవృత్తులు పతనమై అగమైనాయి.వండ్రంగి వాళ్ళు కూడా ఉపాదిని కోల్పోయారు.రెడిమేట్ వస్తువులు యంత్రాలతో తయారు చేసి మార్కెట్ కు పంపడంతో మార్కెట్ నిండా నిండిపోయి.రకరకాల రంగులతో రకరకాల ఆకృతులతో తయారు చేయడంతో మనుషులు తయారు చేసే వస్తువుల రేటుకన్నా తక్కువ ఉండటంతోఎక్కువగా ఆవస్తువులనే కొనడానికి జనం ఇష్టపడేవారు.ఈవిధంగా జీవితాలు పతనమైయాయి.గ్రామాలో మనుషులతో చేసే ఏపనినైన యంత్రాలతో చేయుట ద్వారా సమయం ఆదాఅవుతుంది .ఖర్చు కూడ తక్కువే అవుతుంది.ఈరోజుగ్రామాల్లో ట్రాక్టర్లు,జె.సి.బిలు,డోజర్లు ,ఆర్వేస్టర్లు ఇలారక రకాల యంత్రాలు అందుబాటులోకి వచ్చాయి.ఎరుకలి వాళ్ళు ఆనాడు పొరుకలు,గంపలు,జల్లలు, దండ్యాలు తయారు అమ్ముకొని కుటుంబాలను పోషించుకునేవారు.ఈనాడు ప్లాస్టిక్ తయారు చేసి మార్కెట్ కు పంపుతున్నారు.జంగాల వాళ్ళు ఈత కమ్మలతో చాపలు అల్లేవాళ్ళు ఈరోజు అవి చూదామంటే కూడ కనబడే పరిస్థితిలేదు.ఆనాడు దోబి గాట్లు ఉండేవి.అన్ని కులాల వారివి ఏతారతమ్యం లేకుండా అందరివి ఒకేచోట ఉతికి తీసుకొచ్చేవారు.ఎవరివి వాళ్ళకు ముట్ట చెప్పేవారు.ఈరోజు వాషింగ్ మిషన్లు వచ్చాయి.ఏఇల్లు వాళ్ళు అందులో వేసి ఆరేసుకుంటున్నారు.అన్ని కులాల వాళ్ళు మతాల వాళ్ళు ఎంతో ప్రేమగా ఆప్యాయతలతో కలిసి మెలిసి జీవించేవారు.ఆనాడు పుట్టినరోజు నుండీ మరణించేరోజు వరకు అందరు కలిసి మలిసి తోడుండేవారు. రెడిమెట్ పుణ్యమా అని హెచ్చు తగ్గులతో మానవ సంబందాలు సన్న గిల్లాయి.హొదాలు,అంతస్తులు అడ్డొస్తున్నాయి.అందుకే ఎవరికి వారై ఏప్రేమలు లేక ఓంటరై అనాదలుగా మారిపోయి.మనుషులలో ఆప్యాయతలు మాయమై రాక్షసత్వంతో బతుకులు చిద్రం చేసుకుని పల్లెలలో ప్రశాంత వాతావరణం లేకుండి చేస్తున్నాయి.కులవృత్తులు ఏరోజైతే పతన కావడం ప్రారంభమైందో ఆరోజు నుంచే నమాజపతనం%ఽ%మానవ నంబందాలపతనం ప్రారంభమైంది.ప్రభుత్వం కులవృత్తులను ప్రోత్సహించాలి.వారికి రుణ సదుపాయం కలిపిఃచాలి.కులాలవారిగా కార్పోరేషన్ ఏర్పాటు చేసి నిదులు కేటాయించి ఆదుకోవాలని ఈ ప్రభుత్వాన్నీ కోరడం జరుగుంది...

**రావుల రాజేశం,**
**9848811424**

# కష్టకాలంలో కరోనా వైద్యం కోసం సామాన్యుని పాట్లు..

కరోనా కారణంగా పేద, మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నాయి. కరోనా సోకితే కుటుంబం గడిచే పరిస్థితి లేదు. సామాన్య ప్రజలు సొంత ఇల్లు లేక, అద్దెలు చెల్లించలేక రోడ్డున పడే పరిస్థితి. ఇక వైద్యం ఖర్చులు భరించే స్థాయిలో కూడా ఉండడం లేదు. కరోనా మొదటి దశలో వైరస్ చిక్కి ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాలు కోలుకోక ముందే మళ్లీ దెబ్బ తగిలింది. మరోవైపు రెండో దశలోనూ ఉపాధిపై వైరస్ తీవ్ర ప్రభావం చూపుతోంది. మధ్య తరగతి కుటుంబం బడ్జెట్‌లో వైద్య ఖర్చులకు 15 నుంచి 25 శాతం వరకు పక్కన పెడతారు. కరోనా బారిన పడితే ఖర్చు ముందుగా అనుకున్న బడ్జెట్ కంటే 150 నుంచి 200 రెట్లు ఎక్కువగా ఉంటుంది. ప్రతి 10 కుటుంబాలకు ఒక కుటుంబం కరోనా భయంతో పరీక్షలకు వెళ్తోంది. వైరస్ బారిన పడితే కోలుకునే సరికి లక్షల రూపాయలు ఖర్చు అవుతున్నాయి. అప్పులు ఎలా తీర్చాలని బెంగ పెట్టుకునే పరిస్థితి ఏర్పడుతున్నది. ఐదారుగురు ఉన్న ఇంట్లో ఒకరు కరోనా బారిన పడినా పోషహాకారం, ముందు జాగ్రత్తగా వాడే ఔషధాలకు కలిపి ఒక్కొక్కరికి రూ.25 వేలు నుంచి రూ.30 వేలు ఖర్చు చేయాల్సి వస్తున్నది. అందరూ 10 నుంచి 14 రోజుల వరకు ఇంట్లోనే ఉండిపోతున్నారు. కాయకష్టంతో దాచుకున్న కొద్దిపాటి నగదు కరోనా చికిత్సకు ఖర్చు చేయడంతో ఆహారానికి సైతం డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నారు. స్వల్ప లక్షణాలతో కరోనా బారిన పడి హోం ఐసోలేషన్‌లో ఉన్నా ఆరోగ్యవంతులయ్యేందుకు ఒక్కో వ్యక్తికి రూ.15 వేలు నుంచి రూ.20 వేలు వరకు ఖర్చవుతోంది. చాలా మంది ప్రైవేటుగా ర్యాపిడ్, సీటీ స్కానింగ్ పరీక్షలు చేయించుకుంటున్నారు. ఆ రెండింటికీ కలిపి రూ.5 వేలు ఖర్చవుతోంది. ఔషధాలు, పోషకాహారం కలిపి రెండు వారాలకు రూ.10 వేలకు పైగా ఖర్చు దాటుతోంది. నెలవారీ వేతనంపై ఆధారపడి జీవించే మధ్యతరగతి కుటుంబాల్లో ఎవరైనా కరోనా బారిన పడితే వారి ఇబ్బందులు చెప్పలేని విధంగా ఉన్నాయి. ప్రైవేట్‌లో కరోనా చికిత్సకు రూ.1.50 లక్షల నుంచి రూ.10 లక్షలకు పైగా వసూలు చేస్తున్నారు. అప్పటికప్పుడు ఆ నగదు తెచ్చి ఖర్చు చేయడం ఒక సమస్య అయితే, ఆ ఉద్యోగి సెలవులో ఉండటంతో నెలవారీ వేతనం అందక కుటుంబ బడ్జెట్ తల్లకిందులయ్యే పరిస్థితులు ఉన్నాయి. చిరు వ్యాపారులు, రోజువారీ కూలి పనులపై ఆధారపడి జీవించే వారు సైతం కరోనాతో విలవిల్లాడుతున్నారు. పని కోల్పోయి, అప్పుల పాలై, ఆరోగ్యం కుదుటపడేందుకు అవసరమైన వైద్యసేవలు పొందడం కష్టంగా మారింది. కరోనా వైద్యం కోసం అనేక కష్టాలు పడుతున్న సగటు మనిషి కరోనా తగ్గించే వైద్యం ఉచితంగా కృష్ణపట్నం ఆనందయ్య రూపంలో దొరుకుతుందని తెలిసేసరికి అందరూ కృష్ణపట్నం వైపు ఆశగా వెళ్తున్నారు. ఇప్పటికే పలువురు వాడటం మాకు బాగయ్యిందని చెప్పడంతో పెద్ద ఎత్తున ప్రజలు తండోపతండాలుగా వెల్లువెత్తారు. అక్కడ అందరికీ మందులు ఇవ్వలేని స్థితి, శాంతి భద్రతల సమస్యలు, కోవిడ్ నిబంధనలు అమలు కాని పరిస్థితులు నెలకొన్నాయి. ఈ తరుణంలో ప్రభుత్వం ప్రాథమిక విచారణ జరిపింది. అంతేగాక కృష్ణపట్నం ఆనందయ్య కరోనా మందు తయారీ మరియు పంపిణీ కార్యక్రమ విచారణ కొరకు ఐసీఎంఆర్ బృందాన్ని యుద్ధ ప్రాతిపదికన కృష్ణపట్నం పంపింది. దీని విచారణ కూడా వేగవంతంగా పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కోవిడ్ వ్యాధితో బాధపడుతూ సరైన వైద్యం అందక, ఆసుపత్రులలో వైద్యం కొరకు మంచాలు దొరకక, మంచం దొరికినా ఆక్సిజన్ అందుబాటు కాక, కార్పొరేట్ ఆసుపత్రుల బిల్లులు భరించలేక, ప్రభుత్వ ఆసుపత్రులు సరిపోక దిక్కుతోచని పరిస్థితిలో ఉన్న ఈ సందర్భంలో కృష్ణపట్నం ఆనందయ్య నాటు మందు కొరకు ప్రజలు తండోపతండాలుగా పరుగులు తీస్తున్నారు. ఈ నాటు మందు వాడి అనేక మంది వెంటనే తీవ్రమైన స్థితిలో నుంచి కూడా రెండు నిమిషాల్లో కోరుకున్నట్లు జరుగుతున్న ప్రచారాన్ని నమ్మి వేలాది మంది కృష్ణపట్నం పోతున్నారు. కరోనా నివారణకు లాక్డౌన్ విధించుకుని జాగ్రత్తలు తీసుకుంటున్న ఈ తరుణంలో కరోనా వైద్యం కోసం వచ్చిన వ్యాధిగ్రస్తులు మరియు నివారణ కొరకు వచ్చిన సాధారణ ప్రజలు గుంపులు గుంపులుగా చేరడం



కరోనా మహమ్మారి విస్తృతంగా వ్యాపించడానికి దోహదపడుతుంది. శాస్త్రీయ పరిశోధనలు జరగని నాటు మందుని కళ్ళల్లో వేయడం మరింత ప్రమాదకరం. కళ్ళు దెబ్బతినే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఇన్ని తీవ్రమైన సమస్యలు ఉన్న దృష్ట్యా శాస్త్రీయంగా ధృవీకరించబడని కృష్ణపట్నం ఆనందయ్య కోవిడ్ నాటు వైద్యాన్ని వీలైనంత త్వరగా శాస్త్రీయ ధ్రువీకరణ చేయించాలి, శాస్త్రీయ ధ్రువీకరణ జరిగే వరకు ఈ నాటు వైద్య పద్ధతిని రద్దు చేయవలసిన అవసరం ఉంది. కృష్ణపట్నంలో ఆనందయ్య అనే వ్యక్తి ఆయుర్వేదం పేరుతో కరోనా రోగులకు పంచుతున్న మందుని ఐ.సి.ఎం.ఆర్, సి.సి.ఎం.బి, లాంటి సంస్థలలో అధ్వర్యంలో మందుని పరీక్షించి రుజువైన తరువాతే మందు పంపిణి జరగాలి. ఆధునిక వైద్యం ప్రజలకు అందుబాటులో లేకపోవడంవల్ల ఇటువంటి అశాస్త్రీయమైన వైద్యవిధానాలపై ప్రజలకు ఆసక్తి పెరుగుతుంది. కరోనా నుండి బయటపడటానికి ప్రజలకు వ్యాక్సిన్, ఆక్సీజను బెడ్లు అందుబాటులో లేక, ప్రైవేటు వైద్యం అత్యంత ఖరీదు అవడం మరో ప్రత్యామ్నాయం కనపడకపోయడం వల్ల నిరూపణ కాని ఇలాంటి వైద్యవిధానం వైపు మొగ్గు చూపుతున్నారు. ఆయుర్వేద మందు తీసుకోవడంవల్ల సైడ్ ఎఫెక్ట్ రావడంలేదు అని చెబుతున్నా కంట్లో వేస్తున్న మందువల్ల సమస్యలు ఎదురవుతాయి. వేలాదిమంది కృష్ణపట్నం రావడం వల్ల కరోనా తగ్గడం అటుంచి భారీగా కరోనా వ్యాప్తి జరుగుతుంది. ఈ విషయాన్ని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుని ఐ.సి.ఎం.ఆర్, సి.సి.ఎం.బి సంస్థలనుండి రిపోర్టులు త్వరగా తెప్పించుకుని మందు ఉపయోగపడుతుందని తేలితే అందుకు తగిన ఏర్పాట్లు చేయించాలి. ప్రభుత్వమే మందు పంపిణీ చేపట్టాలి. లేని పక్షంలో తక్షణమే పంపిణీని నిలుపుదల చేయించాలి. తాత్కాలికంగా మందు పంపిణీ ఆపుచేసిన కారణంగా కరోనా నాటు మందు మూడు వేల రూపాయల నుంచి పది వేల రూపాయల వరకు బ్లాక్ మార్కెట్ నందు అమ్ముతున్నారు. వీటికోసం ప్రజలు ఆసక్తి చూపుతున్న కారణంగా నకిలీ మందులు కూడా మార్కెట్లో వెల్లువెత్తడానికి అవకాశం ఉందని గుర్తించాలి.

**– వాసిలి సురేష్**
**9494615360**

# కృష్ణపట్నం ఆనందయ్య కరోనా వైద్యం ఆహ్వానించదగ్గదే..

విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : నెల్లూరు జిల్లా కృష్ణపట్నం లో ఆనందయ్య ఇచ్చే కరోనా మందులు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంది అని వైద్యం కోసం విచ్చేసిన కరోనా రోగులు వారి బంధువులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి పెరటి వైద్యం భారత దేశ పురాతన వైద్య విధానాలకు నిలువుటద్దంగా నిలిచిన ఆనందయ్య కరోనా వైద్యాన్ని నిలుపుదల చేయాలి అనుకుంటే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ద్వంధ్వ నీతి అని ప్రజలు గుసగుసలాడుతున్నారు. ప్రజల ప్రాణాలను పూర్తిగా కరోనా నుంచి కాపాడండి.ఎందుకంటే గతంలో ప్రకృతి మానవాళిని ఇబ్బంది పెట్టిన అనేక సందర్భాలలో భారతీయ పురాతన వైద్యం అనేది ఎన్నో విధాలుగా కాపాడుతూ ఉండటం మనం చూస్తున్నాం. గ్రామాలలో వైద్యం పదుగురికి ఉపయోగపడే విధంగా అప్పటికప్పుడు ప్రాణాన్ని కాపాడే విధంగా అనేక సందర్భాలలో చేయడం మనం చూస్తు ఉంటాం. ఉదాహరణకు ప్రమాదకరమైన పాములు చాటుకున్నారు గుర్తైనప్పుడు గ్రామాలలో పసరు వైద్యం అందించి ప్రాణాలను కాపాడిన సందర్భాలు అనేకం ఉన్నాయి, తేలు కుట్టిందనో, కుక్క కరిచింది అనో నాటు మందులు వాడిన వారు పూర్తిగా తనకు వ్యాధి తగ్గిందని చెప్పిన సందర్భాలు అనేకం ఉన్నాయి. అలానే నూటికి ఒకటో రెండో నాటు మందు పనిచేయలేదు అన్న సందర్భాలు కూడా ఉన్నాయి అలా అని ఇంగ్లీష్ మందులు కూడా పూర్తిగా 100 శాతం మెరుగైన వైద్యం అందిస్తున్నాయి అనే సర్టిఫైడ్ మందులు వాడిన వాల్లు కూడా చనిపోయిన ఉన్నారు అలానే ఈ రోజు ప్రకృతిలో కాలుష్యం వల్ల, అనేకమైన వైరస్లు వల్ల ఆనాటి నుంచి ఈనాటి వరకు అనేకమైన రోగాలు చూశాం. వాటిలో ప్లేగు వ్యాధి, మసూచి, క్షయ ,లివర్ పాడవడం వల్ల, కామెర్లు ,మలేరియా జ్వరం లాంటి వాటికి కూడా మన గ్రామాలలో పసరు మందు వాడేవాళ్ళు. కొంతమందిలో చిన్నపిల్లల గుణంగా చెప్పబడే వ్యాధి ఉండేది అది ప్రాణం ఉన్నా చలనం లేనట్టుగా ఉండే పిల్లలను ఇరుగుపొరుగు గ్రామస్తులు పిల్లలను గాలిలోకి ఎగరవేసి తలకిందులుగా వేలాడదీసి మంచాలకు వాడే నులకను కాల్చి నుదిటిపై పెట్టడం ద్వారా శరీరంలో చలనం మొదలయ్యేది .అలానే కామెర్లు అనే వ్యాధికి ఉచితంగా వైద్యం చేసేవారు తెల్లవారుజామున 4 గంటలకు వందలాది మంది వెళ్లి ఆ మందులను మూడు రోజులకు గాను మూడు డోసులు లేహ్యం వాడేవాళ్ళు .అప్పుడు ఉన్న పరిస్థితుల్లో అది నాటు మందు ఆయుర్వేద మందు అని ఎవరూ చూసే వాళ్ళు కాదు .ఈ వ్యాధి పూర్తిగా తగ్గుతుందా లేదా అని చూసే వాళ్ళు అట్లానే కామెర్లకు సుద్దను కొన్ని వనమూలికలతో కలిపి ఇచ్చేవాళ్ళు .మూడు రోజులకు మూడు గ్లాసుల చొప్పున తాగించే వాళ్లు, ఆ కామెర్లవ్యాధి తగ్గేది .ఇప్పుడు మనం ఉన్న పరిస్థితుల్లో ప్రపంచాన్ని కబళిస్తున్న కరోనా నేపథ్యంలో కరోనా మహమ్మారిని నిలువరించే దిశగా ప్రభుత్వాలు మందును కనుక్కొని వ్యాక్సిన్ రూపంలో మొదటి డోసు రెండో డోసు తీసుకున్నా కూడా కరోనా బారినపడి వైద్యం కోసం హాస్పిటల్ ను ఆశ్రయించి వైద్యం చేయించుకుని బయటపడుతున్న వారు కొంతమంది అయితే వైద్యం నిమిత్తం వెళ్లి హాస్పిటల్ లో మరణించిన వారు కూడా ఉన్నారు. ఈరోజు ఆనందయ్య కృష్ణపట్నం లో వేలాది మందికి పసరు వైద్యం ద్వారా లేహ్యము ద్వారా కరోనా బారిన పడిన ప్రజలను నయం చేస్తున్నారు. ఆనందయ్య ఇచ్చిన మందు వల్ల మాకు పూర్తిగా వ్యాధి నయం అయిందని వేలాది మంది చెబుతున్నారు .ప్రసార మాధ్యమాలలో సాక్ష్యంగా నిలున్తన్న సందర్భాలు చూస్తున్నాము. ఈ మందు వల్ల ఎవరో ఒక్కరు ఇద్దరు వ్యాధి తగ్గకపోవడం జరిగితే జరిగి ఉండవచ్చు కానీ ఈ మందు వాడిన వారికి ఎటువంటి ప్రమాదమూ లేదు అని సైంటిఫిక్ గా నిరూపణ అయింది .ఇటువంటి తరుణంలో ఆనందయ్య ఇచ్చే కరోనా మందును నిలిపి వేయడం సరైనది కాదు. ఆనందయ్య అనే వ్యక్తి డబ్బుకోసం ఈ మందు విక్రయించడం లేదు. ఉచిత వైద్యం చేస్తున్నాడు. లాభాపేక్ష లేకుండా ఇటువంటి కరోనా వైద్యం అందిస్తున్న ఆనందయ్య లాంటి వారిని ప్రభుత్వాలు ఎందుకు గుర్తించడం లేదు? ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు కోవిడ్ బారిన పడకుండా ఉచిత వ్యాక్సిన్స్ అందిస్తున్నారు .ఈ విషయమై ప్రభుత్వాన్ని మెచ్చుకోవాల్సిందే కానీ కేంద్ర ప్రభుత్వం ఇచ్చే మందులు పూర్తిగా మన జనాభాకు సరిపోయే పరిస్థితి లేదు.. మరి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి సరిపడా మందులు ఇచ్చి ఉంటే ప్రజలు పసరు మందు ఆయుర్వేద మందు నాటు వైద్యం అంటూ ఆనందయ్య ఇలాంటిని ఆశ్రయించి ఉండేవారు కాదు .ప్రభుత్వం నాణ్యమైన మందులు ఇచ్చి కరోనా బాధితులను ,ప్రజలను కాపాడాలని బి సి ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన జనరల్ సెక్రటరీ నమ్మి అప్పారావు కోరుకుంటున్నారు..



## నెరవేరబోతున్న పేదల సొంతింటి కల:ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను

జగ్గయ్యపేటమే 23, ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో పేదల సొంతింటి కల నెరవేరబోతుందని రాష్ట్ర ప్ర భుత్వ విప్, జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను తెలియజేశారు. ఆదివారం జగ్గయ్యపే ట మండలంలోని ముక్త్యాల గ్రామంలో వైఎస్ఆర్ జగనన్న కాలనీల్లో నూతనంగా నిర్మిస్తున్న ఇళ్ళ నిర్మా ణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ జగనన్న కాలనీల్లో మౌలిక వసతుల కల్పించే విషయంలో అధికారులు ఎక్కడా రాజీపడకూడదని తెలిపారు. పేదల కోసం పెద్ద ఎత్తున నిర్మిస్తున్న ఇళ్లకు సంబంధించిన వైఎస్ఆ ర్ %--% జగనన్న కాలనీల్లో తొలిదశలో 8,679 లే అవుట్ల లో రూ.920 కోట్లతో నీటిసరఫరా పనులనుప్రభుత్వం చేపట్టిందని అన్నారు. తొలిదశలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో కలిపి 8,905 లే అవుట్లలో ఇళ్ల నిర్మాణా లు చేపడుతున్నారన్నారు. అనంతరం ముక్త్యాల గ్రా మంలో వైఎస్ఆర్ – జగనన్న కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన మంచినీటి బోరు ను ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను ప్రారంభించారు.

## అనవసరంగా బయట తిరిగితే వాహనం సీజ్ చేస్తాం:సీఐ కనకారావు



నందిగామమే 23, ప్రజాపాలన ప్రతినిధి: నందిగామ పట్టణంలో కరోణా మహమ్మారి రోజు రోజుకీ విజృంభిస్తున్న క్ర మంలో రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కర్ఫ్యూ అ మల్లో ఉందన్నారుఈ క్రమంలో మధ్యాహ్నం 12 గం టల నుండి మరుసటి రోజు ఉదయం ఆరు గంటల వ రకు కఠినంగా అమలవుతున్న నేపథ్యంలో కొంతమం ది విచ్చలవిడిగా రోడ్లపై ద్విచక్ర వాహనాలతో తిరుగు తున్నరని ఇప్పటి నుంచి వారి వాహనాలను సీజ్ చే యడం జరుగుతుందని అయన తెలిపారునగరమం తా కలియ తిరుగుతూ అవసరమైతే తప్ప అవసరం గా బయటికి రావద్దని అలా వచ్చిన వారిపై చట్టపర మైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.లాక్డౌన్ నియమ నిబంధనలు మరింత కఠినంగా అమలు అవుతున్నాయని ఈ మహమ్మారి బారినుం డి బయటపడాలంటే స్వీయ నిర్బంధం మందని తెలి పారుఈ కార్యక్రమంలో ఎస్సై తాతాచార్యులు హరి ప్రసాద్ పాల్గొన్నారు.

# వ్యాక్సిన్ కొరత భారత దేశాన్ని పట్టి పీడిస్తుంది



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి :వ్యాక్సిన్ కోసం ప్రజలు పడిగాపులు పడుతున్నారు. కాని విదేశాల్లో మాత్రం వ్యాక్సిన్ వేసుకునే వారు కరువయ్యారు..దీంతో వ్యాక్సిన్ వేసుకునే వారికి నజరానాలు ప్రకటిస్తున్నారు స్థానిక ప్రభుత్వాలు..మరియు ప్రైవేటు కంపనీలు. వ్యాక్సిన్ వేసుకున్న వారికి బీరుతో పాటు, లాటరీ టికెట్స్, ఇతర నజరానాలు ప్రకటించింది అగ్ర దేశ రాష్ట్రాలు..మరోవైపు న్యూయార్క్ ప్రభుత్వం ఓ అడుగు ముందుకేసి ఏకంగా గవర్నర్తో లంచ్ సైతం ఏర్పాటు చేసింది.కరోనా వ్యాక్సిన్ ఇప్పుడు ప్రపంచంలో ఎక్కడ చూసిన దీని అవసరమే ఎక్కువగా ఉంది..దీని తర్వాతే ఏదైన అనేట్టు ప్రపంచమంతా వెతుకుంది..దీని కొరత వెనకబడిన దేశాల్లో విపరీతంగా ఉంటే..అగ్రదేశం అమెరికాలో మాత్రం మరో రకమైన విచిత్ర పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా అమెరికా అన్ని దేశాల కంటే ముందే వ్యాక్సిన్ కొనుగోలు చేసి నిల్వ చేసుకుంది..ఒకదశలో ఆ దేశ అవసరాల కంటే ఎక్కువే ఆదేశం వ్యాక్సిన్ నిల్వలను సమకూర్చుకుందని చెబుతున్నారు.ఈ నేపధ్యంలోనే అమెరికా ఇంత చేసినా.. ఇప్పటి వరకు ఆదేశ జనాభాలోని సగం మంది మాత్రమే టీకా వేయించుకున్నారు. అంటే మొత్తం 33 కోట్ల జనాభాలో కేవలం 16 కోట్లు మాత్రవే టీకా వేయించుకున్నట్టు అధికారికి లెక్కలు చెబుతున్నాయి. కాగా రెండు డోసులు వేసుకున్నవారు మాత్రం 12 కోట్ల మంది మాత్రవే అని చెబుతున్నారు..అయితే ఒక్కరోజులోనే సుమారు నలబై నుండి యాబై లక్షల వరకు టీకాల కోసం పోటెత్తిన ప్రజల ఉత్సాహం ప్రస్తుతానికి రోజుకు పది లక్షలు కూడ దాటటడం లేదని గణంకాలు చెబుతున్నాయి. మరోవైపు ఇటివలే అమెరికా మాస్కులు లేకుండా తిరిగేందుకు అవకాశం కూడ ఇచ్చారు... ఇలా అయితే థర్డ్ వేవ్ను తట్టుకోవడం కూడ కష్టంగా మారుతుందని భావిస్తున్న అగ్రదేశంలోని పలు రాష్ట్రాలు, వ్యాక్సిన్ కంపనీలు వ్యాక్సిన్ వేసుకునేందుకు తాయిళాలు ప్రకటిస్తున్నాయి..ముఖ్యంగా ఎండాకాలం కావడంతో వ్యాక్సిన్ వేయించుకున్న వారికి ఉచిత బీరును కొన్ని రాష్ట్రాల్లో ప్రకటించగా మరి కొన్ని ప్రాంతాల్లో అయితే పార్కుల్లో ఉచిత ప్రవేశంతోపాటు 50 లక్షల డాలర్ల లాటరీలు, ఉచిత ప్రయాణాల లాంటి నజరానాలను ప్రకటించగా, రెస్టారెంట్స్లలో ఉచిత భోజనం ,వర్జీనియా రాష్ట్రంలో అయితే సేవింగ్ బాండ్స్ సైతం ప్రకటించారు. ఇలా ఒక్కో రాష్ట్రం ఒక్కో స్టైల్లో టీకా వేయించుకునేందుకు తాయిళాలు ప్రకటించగా.. ఇక న్యూయార్క్ రాష్ట్రం ఒక అడుగు ముందుకు వేసి ఏకంగా గవర్నర్ దంపతులతో కలిసి భోజనం ఏర్పాటును ప్రకటించింది..ఇందుకోనం ఆన్లైన్లో నమోదు చేసుకున్న అనంతరం లాటరీ ద్వార ఎంపిక చేస్తామని ప్రకటించింది.కాగా ఇండియాలో రెండు నెలల క్రితం ఇదే పరిస్థితి కనిపించింది. 45 సంవత్సరాలకు పై బడిన వారు వ్యాక్సిన్ వేసుకోవాలని కేంద్రం ఎంత మొత్తుకున్నా వినిపించుకోలేదు..దీంతో గుజరాత్లోని ఓ రెస్టారెంట్ ఇదే రీతిలో టీకా వేసుకో బీరు తీసుకుపో అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లిన పరిస్థితి కనిపించింది..కాని సెకండ్ వేవ్ ఉదృతమైన తర్వాత ఆ పరిస్థతి మారింది.. వ్యాక్సిన్ కోసం అటు ప్రైవేటు ఇటు ప్రభుత్వ ఆసుపత్రుల వద్ద కిలో మీటర్ల కొద్ది క్యూలు దర్శన మిస్తున్నాయి.

## సుధాకర్ మరణానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి



చీరాల, మే 23, ప్రజాపాలన ప్రతినిధి: దళిత డాక్టరు సుధాకర్ మాస్కులు అడిగిన పాపానికి జగన్ నర్కారు వేధించి ప్రాణాలు తీసిందని దీనికి పూర్తి బాధ్యత వహిస్తూ సి.యమ్.జగన్ రాజీనామా చేయాలని కాపు ఉద్యమ నేత, సౌత్ ఇండియన్ కాపు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పూరి శ్రీనివాసరావు సి.యమ్.కు రాసిన బహిరంగ లేఖలో డిమాండ్ చేశారు.సుధాకర్ కుటుంబానికి ప్రభుత్వంలో ఉద్యోగం కల్పించి కోటి రూపాయల తక్షణం పరిహారం చెల్లించాలని, జగన్ ప్రభుత్వం వచ్చాక దళిత యువకుడికి శిరోముండనం చేయించినా చర్యలు లేవని, చీరాలలో మాస్కు పెట్టుకోలేదని దళిత యువకుడిపై దాడి, న్యాయమూర్తి రామకృష్ణ పై అనేకసార్లు దాడులు జరిగినా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించటం నిజం కాదా ! అని లేఖ లో సూటిగా ప్రశ్నించారు.గతంలో వై.యస్. రాజశేఖర్ రెడ్డి కూడా దళితులను టాటా, బిర్లా లను చేస్తానని నమ్మక ద్రోహం చేశారని, రాష్ట్రానికి దళితులే ముఖ్యమంత్రిగా ఉంటే ఈ దాడులు జరుగుతాయా ? అని సూటిగా ప్రశ్నించారు.ప్రపంచమంతా డాక్టర్లు కరోనా కాలంలో "ఫ్రంట్లైన్ వారియర్స్" గా ఉండి ప్రాణాలను సైతం పణంగా పెట్టి పని చేస్తుంటే వారిని దేవుళ్ళుగా చూడకుండా దెయ్యాలుగా జగన్ చూడడం వాస్తవం కాదా! అని అన్నారు.రాష్ట్రంలో అన్ని వర్గాలు సుఖ సంతోషాలతో ఉండాలంటే దళితుడిని సి.యమ్. గా ఎంపిక చేయాలని జగన్కు దళితులపై ఏ పాటి ప్రేమ ఉన్నదో తేటతెల్లం అవుతుందని వేల్పూరి తెలిపారు.

# ఆనందయ్య మందుపై నిపుణుల పరిశోధన ప్రారంభం

టీటీడీ ఆయుర్వేద నిపుణుల పరిశోధన ప్రారంభం

టీటీడీ పాలకమండలి సభ్యులు చెవిరెడ్డి నేతృత్వంలో నిపుణులు భేటీ

ఆనందయ్య మందులో సైడ్ ఎఫెక్ట్స్ లేవని నిర్ధారణ

రోగ నిరోధక శక్తిని అధికం చేయగల సత్తా ఆ మందుకు ఉంది..

ఇమ్యూనిటీ బూస్టర్ గా తయారీ చేపడతాం..

చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి స్పష్టం

తిరుపతి, ప్రజాపాలన ప్రతినిధి:కరోనా నియంత్రణలో ఆనందయ్య తయారు చేసిన ఆయుర్వేద మందుపై టీటీడీ ఆయుర్వేద నిపుణుల ఆధ్వర్యంలో పరిశోధనలు ప్రారంభమయ్యాయి. టీటీడీ పాలకమండలి సభ్యులు, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నేతృత్వంలో ఆయుర్వేద నిపుణుల కమిటీ భేటీ అయింది. ఆదివారం చంద్రగిరి సమీపం నర్సింగాపురం టీటీడీ ఆయుర్వేద ఫార్మశీ లో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, టీటీడీ ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మురళీ కృష్ణ, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బదిరి నారాయణ, సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమేష్ బాబు, టెక్నికల్ సూపర్ వైజర్ నారప రెడ్డి తో కలిసి సమీక్షించారు. ఆయుర్వేద మందు తయారీకి అవసరమైన పరికరాలు, స్థల పరిశీలన, వన మూలికలు నిల్వలు అంశాలపై పరిశీలించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మీడియా తో మాట్లాడారు. ఆనందయ్య మందుకు ఆయుష్ కమిషన్, ఐసీఎంఆర్ నుంచి కావచ్చు.. మరే ఇతర పరిశోధనా సంస్థలు నుంచైనా ఆమోద ముద్ర లభిస్తే ఆ మందు తయారీ విధానంలో టీటీడీ సైతం భాగస్వామ్యం అవుతుందన్నారు. ఇప్పటి వరకు ఉన్న సమాచారం మేరకు అనందయ్య మందులో సైడ్ ఎఫెక్ట్స్ లేవని నిర్ధారణ అయిందని పేర్కొన్నారు. టీటీడీ ఆధ్వర్యంలో ఆయుర్వేద మందును స్వయంగా 60 రోజుల్లో తయారు చేసి యావత్తు రాష్ట్రానికి అందించే సామర్థ్యం ఉందన్నారు. అత్యాధునిక ఆయుర్వేద ఫార్మా టీటీడీ పరిధిలో ఉందన్నారు. అనందయ్య ఆయుర్వేద మందు తయారీకి వినియోగించే వన మూలికలు శేషాచల అడవిలో సమృద్ధిగా ఉన్నాయని తెలిపారు. ఈ మందుపై నాలుగు దశల్లో లోతైన పరిశోధన జరగాల్సి ఉందన్నారు. ఆనందయ్య తయారు చేసిన ఆయుర్వేద మందు కరోనాకు శాశ్వత విరుగుడు కాదన్నారు. ఇమ్యునిటీని అధికం చేయగల సత్తా ఉందని తెలిసినా..!! ఇమ్యూనిటి బూస్టర్ కింద తయారీని చేపడతామన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఉపయోగపడే ఆయుర్వేద మందు తయారీ, పంపిణీలో సీఎం సూచనల మేరకు నడుచుకుంటామని స్పష్టం చేశారు.

అనంతరం టీటీడీ ఎస్వీ ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపల్ మురళీ కృష్ణ మాట్లాడారు.. ఆనందయ్య ఆయుర్వేద మందు తయారీకి 18 రకాల వనమూలికలు వినియోగించారని పేర్కొన్నారు. ఈ వనమూలికలు వినియోగం శతాబ్దాల కాలంగా సాగుతోందన్నారు. ప్రతి మూలిక ఆరోగ్య పరిరక్షణకు ఉపయోగపడేదిగా ఆయుర్వేద వైద్య శాస్త్రంలో పొందపరిచారని తెలిపారు. అన్ని మూలికలు కలగలిపిన మిశ్రమం ఆరోగ్యకరమైనదా.. కాదా అని నిర్ధారణ కావాల్సి ఉందన్నారు. కేంద్ర ఆయుర్వేద పరిశోధన విభాగం ఆనందయ్య మందు అధ్యయనం లో ఎస్వీ ఆయుర్వేద కళాశాల, విజయవాడ ఆయుర్వేద కళాశాల ను భాగస్వామ్యం చేసినట్లు వివరించారు. ఆనంద య్య ఆయుర్వేద మందులు కంటికి వినియోగించే డ్రాప్స్ ఎటువంటి ప్రమాదకరం కాదని స్పష్టం చేశారు. అందులో ముళ్ళ వంకాయ గుజ్జు, తోకజీలకర్ర, తేనె తో కలగలిపిన మిశ్రమం తో తయారు చేసిన డ్రాప్స్ కంటికి ఎటువంటి హాని కలగదని చెప్పారు. ఈ క్రమంలో ఆయుర్వేద వైద్య శాస్త్రంలో అంజన ప్రక్రియ విధానాన్ని ఉదహరించారు.



## ఆయుర్వేద మందు కరోనా మీద బాగా పనిచేస్తుంది: ఆనందయ్య



నెల్లూరు: త్వరలోనే ప్రభుత్వ సహకారంతో అందరికీ మందు పంపిణీ జరుగుతుందని ఆయుర్వేద వైద్యుడు బొనిగి ఆనందయ్య స్పష్టం చేశారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సీఎం జగన్ చొరవ తీసుకుని బృందాలని పంపించారన్నారు. మందు కరోనా మీదనే బాగా పనిచేస్తుందని వైద్యనిపుణులే నిర్ధారించారన్నారు. ఒకరు అస్వస్థతకి గురయ్యారనే వార్తలు సరికాదన్నారు. వారి పిల్లలే మందు బాగుందన్నారు. కొంత మంది మీడియా వారే వారిని ఇబ్బంది పెట్టారని ఆనందయ్య తెలిపారు.

# కరోనా కట్టడి పై రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం




జగ్గయ్యపేట23మే(ప్రజపాలన) ప్రస్తుత ఆంధ్ర ప్రదేశ్ లో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా కరోనా కట్టడికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు జగ్గయ్యపేట ని యోజకవర్గంలో నిరసన కార్యక్రమాలు మరియు ధర్నా నిర్వహించినట్లు ఆ పార్టీ శ్రేణులు తెలియజే శా రు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ని ర్లక్ష్య తీరును వ్యతిరేకిస్తూ ఆదివారం ధర్నా నిర్వహిం చినట్లు సిఎం జగన్ కరోనాను సీరియస్ గా తీసుకో వడం లేదని సెకండ్ వేవ్ తీవ్రంగా ఉంటుందని సిఎంల సమావేశంలో ప్రధానమంత్రి మోడీ జీ హెచ్చరిం చి నప్పటికీ నిమ్మకు నీరెత్తినట్లుగా ఆయన వ్యవహార శైలి ఉందని బెడ్స్ ఏర్పాటు, వ్యాక్సిన్ అందుబాటులోకి తీసుకురావటం వంటి వాటిపై సిఎం సమీక్ష ఎందు కు నిర్వహించలేక పోతున్నారని సెకండ్ వేవ్ లో మ రణాలు ఎక్కువగా జరుగుతున్నాయని వ్యాక్సిన్ తొందరగా తీసుకురావాలని మోడీ 35000 కోట్లు బడ్జెట్ లో కేటాయించినప్పటికీ మౌన ప్రదర్శన ఏమిటో అర్థం కావడం లేదని రాష్ట్రంలో కోవిడ్ ను రాజకీయం చేస్తు న్నారని వైసిపి మద్దతు లేని ఆసుపత్రులను ఇబ్బంది పెడుతున్నారని ఆక్సిజన్ పంపిణీలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రెమ్ డెసివిర్ ఇంజక్షన్లను అం దుబాటులో కి తీసుకురావటానికి చేయాల్సినంత ప్ర యత్నం ప్రభుత్వం చేయడం లేదని వైద్య రంగంలో మౌళిక సదుపాయాలు కల్పించాల్సిన సమయంలో కూడా చర్చ్ ల నిర్మాణం కోసం టెండర్లు పిలవడం గ మనార్హం అని రాష్ట్రంలో ఆటవిక రాజ్యం నడుస్తుం దని ఎంపి రఘురామ రాజు విషయంలో తెలిసిపో యిందని ప్రభుత్వ తీరును ఖండిస్తున్నా మని ప్రవేటు ఆసుపత్రులకు వ్యాక్సిన్ ఇవ్వొద్దని సిఎం లేఖ రాయ టాన్ని వ్యతిరేకిస్తున్నామని మౌళికసదుపాయాలు కల్పన, వ్యాక్సిన్ తీసుకురావటంపై సిఎం శ్రద్ధ పెట్టలేక పోతున్నారని ఏపికి ఎక్కువ వ్యాక్సిన్ ఇవ్వాలనే అం శంపై రాష్ట్ర బిజెపి కూడా మొదటి నుంచి మద్దతు ఇస్తుందని కక్ష సాధింపు చర్యలను ఇకనైనా మానుకో వాలని భాజపా శ్రేణులు నిరసన ధర్నా ద్వారా తమ అభిప్రాయం వ్యక్తం చేశారు జగ్గయ్యపేట మండల ప రిధి లో గల పట్టణ మరియు రూరల్ నిరసన ధర్నా కార్యక్రమాలలో భారతీయ జనతా పార్టీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కొడాలి అపర్ణ,విజయవా డ బిజెపి ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, బిజెపి సీనియర్ నాయకులు కీసర రాంబాబు,జగ్గయ్యపేట పట్టణ అ ధ్యక్షులు వంగవీటి రంగారావు, కొడాలి మల్లికార్జున్ రావు ,వేద సుబ్రహ్మణ్యం మేడూరి వెంక టేశ్వరరావు ,జగన్ మోహన్ రావు, ధనుంజయ వర్మ,సుంకర శ్రీని వాస్ రావు, కార్యకర్తలు పాల్గొ న్నారు.

# నిరర్థక ఆస్తులుగా మారుతున్న చేనేత ఉపాధి శిక్షణ కేంద్రాలు

అనంతపురం, మే 23, ప్రజాపాలన ప్రతినిధి: అనంతపురం జిల్లాలో ఉపాధి పరంగా రెండవ అతి పెద్ద రంగం చేనేత మరియు హస్తకళలు. ఈ రంగం యాడికి నుండి హిందూపురం వరకు ఇటు తాడిపత్రి నుండి రాయదుర్గం వరకు విస్తరించింది. ధర్మవరం, సిండికేట్ నగర్, ముద్దిరెడ్డి పల్లి, కేశేపల్లి , యాడికి, తాడిపత్రి మగ్గాలకు ప్రసిద్ధి చెందినవి. నైటీలు, నిక్కర్లు, షార్ట్స్, ఇన్నర్ వేర్, పెట్టి కోట్స్ కు పామిడి టీ షార్ట్స్, జీన్స్ పాంట్స్ రాయదుర్గం ప్రసిద్ధి గాంచినవి. కరోనాకు ముందు తీవ్రమైన కార్మిక కొరతతో బాధపడే వారు. గత సెప్టెంబర్ నెల నుండి కొంత ఉపశమనం ఇచ్చినా షో రూములు మూసివేయబడ్డాయి. పెళ్లిళ్ల పేరంటాలు ఆర్భాటాలు తగ్గు ముఖం పట్టడంతో జౌళి చేనేత ఉత్పత్తులకు డిమాండు లేకుండా పోయింది. చేనేత మరియు హస్తకళలు ఉపాధిపై దేశంలో 10-20 కోట్ల మంది ప్రజలు ఆధారపడి ఉన్నారు. పరిశ్రమ యొక్క పరిమాణం 25,000 కోట్ల రూపాయలు పైగా ఉన్నా, ఈ రంగం అసంఘటిత లేదా అనధికారిక రంగం పరిధిలోకి వస్తుంది, ఈ రంగంపై స్పష్టమైన ప్రభుత్వాలకు లేకుండా పోయింది. అలాగే, ప్రస్తుత మహమ్మారి పరిస్థితి వంటి ఏదైనా సంక్షోభం ఉంటే, ఎవరిని సంప్రదించాలో వారికి తెలియదు. ఇక 2005 లో అప్పటి ప్రభుత్వం చేనేత మరియు అప్పరెల్ రంగంలో కార్మికులకు పని ముట్లు పై తర్ఫీదు ఇవ్వడానికి క్రొత్త అప్పారెల్ పార్కులు ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటుచేశారు. అందులో కోట్లాది రూపాయలు ఖర్చుచేసి అధునాతన మిషిన్లు ఏర్పాటు చేసారు. పార్కులు ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి పదహారు సంవత్సరాలు కావస్తున్నా ఇంతవరకు ఉపయోగించిన పాపాన పోలేదు. ఇక్కడే ఉపాధి కల్పిస్తే సుదూర ప్రాంతాలకు వలసలు ఆపవచ్చన్న స్పృహ ప్రభుత్వానికి లేదు. ట్రైనింగ్ సెంటర్లలో మిషిన్లు తుప్పు పట్టి ఎందుకు పనికిరాకుండా పోయాయి. అప్పారెల్ పార్కు చుట్టూ ముళ్ల కంపతో, బిల్డింగు వేస్టు, చెత్త చెదారం పేరుకొని డంప్ యార్డు ను తలపిస్తున్నాయి. కరోనా సమయంలో కనీసం వీటిని మరమత్తులు చేసి తాత్కాలిక కోవిడ్ కేర్ సెంటర్లు గా ఉపయోగించుకుంటే జిల్లా కేంద్రం ఆసుపత్రులలో రద్దీ తగ్గుతుంది. ఇప్పుడున్న ఆరోగ్య కేంద్రాలు ఉరికి నడిబొడ్డున ఉండడం అక్కడే అన్ని వార్డులు తో కిక్కిరిసి ఉంటున్నాయి. జిల్లా ఆసుపత్రులలో



టెంట్ల కింద, కుర్చీల పైన, బల్లలపైన చికిత్స అందించే బదులు ఇలాంటి పక్కా గృహాలను ఉపయోగించుకొంటే మేలని ప్రజా సైన్సు వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టరు ముచ్చుకోట సురేష్ బాబు అభిప్రాయపడ్డారు. మహమ్మారి సమయంలో చేతివృత్తులవారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం సత్వరమే యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టి వారి జీవనభృతికి తోడ్పడాలని కార్మిక సమాఖ్య నాయకులు బి. నాగేంద్ర ప్రసాద్, బి చాంద్ బాషా, దావోదర్ తదితరులు డిమాండ్ చేశారు.

# ఏది గొప్ప దానం ?

అవతలి వారికి ఏది అవసరమో దానిని ఎలాంటి ప్రతిఫలమూ ఆశించకుండా ఇచ్చేది దానం. దానం ఇవ్వడం చాలా గొప్పని, ఆ దానాల్లోనూ మళ్లీ గొప్ప గొప్పవి, మహా గొప్పవి ఉన్నాయని గొప్పగా ప్రచారం కూడా జరుగుతూ ఉంటుంది. అయితే, 'మహా' అనేది ఎక్కడా స్థిరంగా ఉండదు. ఎక్కడ ఏది గొప్పని భావిస్తే అది అక్కడ మహా గొప్ప దానంగా ప్రాశస్త్యం పొందుతుంది. అన్నదానం, విద్యాదానం, అవయవదానం వంటివి ఆయా సందర్భాలకు అవే మహాదానాలు. భూదానం, గోదానం, కన్యాదానం వంటివి ఉండనే ఉన్నాయి. ఆవులూ భూములూ, మేకలూ మేడలూ సరే సరి... కన్యలు కూడా ఇవ్వబడేవారు, తీసుకోబడేవారేనా? వాళ్లకో హృదయం, ఆలోచన, అంగీకారం వంటివి ఉంటాయని ఈ పురుష మహా దానకర్తలు ఎందుకు గుర్తించరు అని చలం వంటి స్త్రీ జన శ్రేయోభిలాషులు ఎప్పుడో ప్రశ్నించారు. కానీ, పురుషాధిక్య భావ దారిద్ర్యం భాషా నిఘంటువుల్లో, మంత్రాల వివాహ తంతుల్లో ఇంకా ఘీంకరిస్తూనే ఉంది. దానమిచ్చువాడు దాత అయితే, లెక్కకు మిక్కిలిగా పెక్కు దానాలిచ్చువాడు మహాదాత. ఇలాంటి మహా దాతృత్వాలు పురాణాల్లో, చరిత్రలో, శిలాశాసనాల్లో కోకొల్లలుగా కనిపిస్తాయి. ప్రజాస్వామ్య యుగంలోనూ తరచూ పత్రికల పతాక శీర్షికలకెక్కుతాయి. బిల్‌గేట్స్, జుకర్‌బర్గ్, ప్రేమ్ జీ, రతన్ టాటా వంటివారు జనసంక్షేమం కోసం నిధులివ్వడం చాలాసార్లు చూశాం. భూరి విరాళాల పేరిట వారికి భారీ ప్రచారం లభిస్తుంది. ప్రశంసలూ, పన్ను రాయితీలూ ఉంటాయి. ఇచ్చినవాడి గురించి ఎంత టముకు వేస్తే మాత్రం నష్టం ఏమిటని సామాన్య జనం కూడా భావిస్తారు. మరి ఈ ఇచ్చువారికి అంతంత సంపదను సమకూర్చి పెట్టిన వారెవరు? ఎన్ని రెక్కల కష్టం, ఎన్ని మెదళ్ల శక్తి ఒక్క దగ్గర కూడబెడితే అంత కలిమి చేకూరింది? ఇలాంటి ప్రశ్నలకు జవాబు వెతుక్కుంటూ వెళితే- మళ్లీ ఏ చేతులైతే సాయం కోసం దేవుల్లాడుతున్నాయో ఆ చేతుల దగ్గరే ఆగుతాయి. ఏ కాళ్లయితే కూసింత ఆసరా కోసం వంగి వంగి పరుగులు తీస్తున్నాయో ఆ పాదాల చెంతకే చేరతాయి. ఎక్కడ శ్రమ చేస్తారో అక్కడ సంపద సృష్టి జరుగుతుంది. అయితే, ఆ సంపద పెట్టుబడిదారీ వ్యవస్థ దోపిడీ సూత్రాలననుసరించి, యజమాని వద్దకు చేరుతుంది. అతడే అప్పుడప్పుడు దాతగా అవతరిస్తాడు. తద్వారా పేరు ప్రఖ్యాతులను, ప్రభుత్వ రాయితీలను సంపాదించటం మాత్రమే కాదుబీ దోపిడీ సూత్రాలకు సామాజిక బాధ్యతనే అంగీకృత ముసుగును కూడా విజయవంతంగా తొడగగలుగుతాడు. ప్రకృతి విపత్తులు తలెత్తినప్పుడు, ప్రతికూల పరిస్థితులు పొటమరించినప్పుడూ ఆపదలో ఉన్నవారిని ఆదుకోవటానికి అనేక సామాన్య హస్తాలు సైతం ముందుకొస్తాయి. కొంత కొంతగా సహాయాన్ని కూడగట్టి కొండంత అండగా నిలుస్తాయి. తోటి మనిషి కష్టంలో ఉన్నప్పుడు సాటి మనిషి స్పందించటం సహజమైన మానవత్వం. వాస్తవానికి అది భూరి, భారీ విరాళాలకు మించిన గొప్ప మానవీయ స్పందన. కుటుంబ అవసరాల కోసం తినీతినక దాచుకున్న డబ్బును, కాయకష్టంతో సమకూర్చుకున్న సొమ్మును ఆపదలో ఉదారంగా ఇవ్వగలగటం మామూలు విషయం కాదు. ''మీ పాట్లు మీరే పడండి.. మీకు కేంద్రం నుంచి వ్యాక్సిన్లు ఇవ్వబోం.'' అని ఓ వదరబోతు బిజెపి నేత అహంకరించినప్పుడు- ''ఆరు నూరైనా ప్రజలందరికీ ఉచితంగానే టీకాలు ఇచ్చి తీరుతాం'' అని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ భరోసా ఇచ్చినప్పుడు- ఆ రాష్ట్రంలో సామాన్యులు స్పందించిన తీరు గొప్ప మానవ హృదయానికి సంకేతం! 35 ఏళ్ల పాటు బీడీలు చుట్టి కూడబెట్టిన రూ. 2 లక్షల జీవిత కాలపు పొదుపు మొత్తాన్ని ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా ముఖ్యమంత్రి నిధికి తరలించాడు జనార్దన్. తన వద్ద ఉన్న రెండు మేకలను అమ్మి ఆ సొమ్మును ముఖ్యమంత్రికి పంపింది చిన్న టీ దుకాణం నడిపే సుబేదమ్మ.

# కేరళలో ప్రభుత్వ పగ్గాలు, కుటిల కథనాలు

అందరూ కొత్తవారైతే ముఖ్యమంత్రి పినరయి వ్యక్తిగత ప్రాబల్యం పెరిగిపోతుందనే విశ్లేషణలు వాస్తవానికి కమ్యూనిస్టు పార్టీ పని పద్ధతిని తప్పుగా చూపే ప్రయత్నాలు మాత్రమే. కొత్తగా మంత్రులైన వారెవరూ పార్టీకి, రాజకీయాలకు కొత్తవారు కాదు. దీర్ఘకాలంగా వున్న వారే. బాలగోపాల్, రాజీవ్ రాజేశ్, వీణా జార్జి, బిందు వంటి వారంతా ప్రజా జీవితంలోనూ ఉద్యమంలోనూ సేవలందించిన వారే. సంస్థాగతంగానూ ప్రజా ప్రతినిధులుగానూ సమర్థత నిరూపించుకున్నవారే. కె.కె. శైలజ కూడా ఈ నిర్ణయంపై స్పందన అడిగినపుడు 'గతసారి మంత్రినైనప్పుడు నేను కొత్తదాన్నే కదా...' అని చక్కటి సమాధానమిచ్చారు. వీరిలో అత్యధికులు యువత కావడం స్వాగతించదగిన విషయం. కేరళలో పినరయి విజయన్ నాయకత్వాన ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం వరుసగా రెండవసారి ప్రమాణ స్వీకారం చేసింది. నలభై ఏళ్లలో తొలిసారి అక్కడ ఒక ప్రభుత్వం మళ్లీ విజయం సాధించడం చారిత్రాత్మక విజయంగా పరిగణిస్తున్నారు. 1957లో ఇంఎంఎస్ నంబూద్రిపాద్ నాయకత్వాన ఏర్పడిన తొలి కమ్యూనిస్టు ప్రభుత్వం నుంచీ తర్వాత ఎల్‌డిఎఫ్ ప్రభుత్వాల వరకూ ఏదీ మళ్లీ గెలిచిందిలేదు. 1982 నుంచి ఎల్‌డిఎఫ్, యుడిఎఫ్ లు ఒకదాని తర్వాత ఒకటి గెలవడవే జరుగుతూ వస్తున్నది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో కూడా ఎల్‌డిఎఫ్ ఒక స్థానం తప్ప అన్నీ కోల్పోయింది. దానికి ముందు తర్వాత తుపాన్లు, శబరిమలై వివాదం నుంచి సిబిఐ, ఐఎన్ఎ ల దాకా రాజకీయ కుట్రలూ కుత్సితాలు పినరయి ప్రభుత్వానికి పెనుసవాళ్లుగా మారాయి. కోవిడ్-19 ను ఎదుర్కోవలసి వచ్చింది. రాజకీయంగా పాలనాపరంగా సమర్థవంతమైన కృషి, సహనం, సంయమనం మేళవింపుతో వీటన్నిటినీ జయప్రదంగా అధిగమించి ఆ ప్రభుత్వం మరోసారి ప్రజల విశ్వాసం పొందింది. గత దశాబ్ది వరకూ వామపక్షాలకు కంచుకోటగా వున్న పశ్చిమ బెంగాల్‌లో సిపిఎం కు ఒక్క స్థానం కూడా రాని ప్రతికూల పరిస్థితుల్లో కేరళలో అపూర్వమైన మలి విజయం వామపక్షాల మనోధృతిని నిలబెట్టడం లోనూ ఆ శక్తుల స్థానాన్ని చాటడంలోనూ ప్రత్యేక ముద్ర వేసింది. మోడీ ప్రభుత్వ నిరంకుశ పోకడలు మతతత్వ రాజీయాల నేపథ్యంలో కమ్యూనిస్టులే గాక ప్రత్యామ్నాయ ప్రజా రాజకీ యాలు ప్రజాస్వామ్య లౌకిక విలువలు కాపాడ బడాలని కోరుకునే ప్రతివారూ కేరళ విజయాన్ని ఆహ్వానించారు. ముఖ్యమంత్రి తప్ప పూర్తిగా కొత్తవారినే మంత్రివర్గంలో చోటు కల్పించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ తీసుకున్న నిర్ణయం మేరకు 11 మంది కొత్తవారు మంత్రులుగా నియమితులయ్యారు. సిపిఐ మంత్రులు నలుగురూ కొత్తవారే బాధ్యతలు తీసుకున్నారు.

**ప్రతిపక్షం అక్కసు, ప్రపంచ ప్రశంసన**

20వ తేదీన ప్రమాణ స్వీకారం 500 మందితో నిరాడంబరంగా జరిగింది. అయినా ఈ ప్రమాణ స్వీకారం వర్చ్యువల్ పద్ధతిలో జరపాలంటూ సుప్రీంకోర్టులో కేసు వేశారు. కోవిడ్‌ను సాకుగా చూపి యుడిఎఫ్ బహిష్కరించింది. వివిధ మతాల, తరగతుల ప్రతినిధులు కూడా ఆ వేడుకలో పాల్గొనడం కేరళ సామాజిక స్వరూపాన్ని సమ్మిళిత రాజకీయ విధానాన్ని ప్రతిబింబించింది. ప్రమాణ స్వీకారం తర్వాత ఉన్నప్ర వాయిలార్ అమరవీరుల స్మారక చిహ్నం దగ్గర జోహారులర్పించిన మంత్రివర్గం కేరళ దీర్ఘకాలిక అభివృద్ధికి తగు విధానాలు రూపొందించాలని నిర్ణయించింది. ఈ సందర్భంగా కేరళ సమాచార ప్రసార శాఖ, మీడియా అకాడమీ రూపొందించిన సుదీర్ఘ సంగీత విభావరిలో ప్రసిద్ధ గాయనీ గాయకులు, నటులు, కళాకారులు మమ్ముట్టి, మోహన్‌లాల్ వంటి అగ్రతా రలు పాల్గొని ఈ విజయాన్ని మనసారా అభినందించడమే గాక కొత్త ప్రభుత్వం కేరళను అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకుపోగలదనే విశ్వాసం ప్రకటించారు. అంతర్జాతీయంగానూ చైనా, వియత్నాం, పాకిస్తాన్, ఐర్లాండ్, శ్రీలంక తదితర అనేక దేశాల కమ్యూనిస్టు పార్టీలు, వర్కర్స్ పార్టీలూ ఈ గెలుపును అభినందిస్తూ సందేశాలు పంపాయి.

నూతనత్వానికి చోటు అన్యాయమట !

అయితే మీడియాలో కొంతమంది వ్యాఖ్యాతలు, మరికొంత మంది కమ్యూనిస్టు వ్యతిరేక రాజకీయ శక్తుల దృష్టిలో ఇదంతా ప్రధానం గాకుండా పోయింది. గత ప్రభుత్వంలో వైద్యశాఖ మంత్రిగా వున్న కె.కె. శైలజను మళ్లీ తీసుకోకపోవడమే ఏకైక ఎజెండాగా మారింది. 'శైలజకు అన్యాయం' అని ఒక తెలుగు పత్రిక శీర్షికనే ఇచ్చింది. వామపక్ష శ్రేయోభిలాషులలోనూ కొంతమందిపై ఈ ప్రచార ప్రభావం పడుతుండొచ్చు. కరోనా పై జరిగిన పోరాటంలో నిరోధంలో శైలజ టీచర్ సమర్థంగా పని చేసి అంతర్జాతీయంగానే అభినందనలు పొందిన మాట నిజమే. అయితే ఆమెను కావాలని తప్పించినట్టు చేసే వ్యాఖ్యానాలు పూర్తిగా అవాస్తవికమైనవే గాక నిరాధారమైనవి. ఆమెతో పాటు గత మంత్రివర్గంలో వున్న టి.రామకృష్ణన్, పి.రామకృష్ణన్, ఎం.ఎం. మణి, కడంపల్లి సుధీరన్, సి. రవీంద్రనాథ్, ఎ.సి. మొయిద్దీన్‌లు కూడా ఈ కొత్త ప్రభుత్వంలో లేరు. దేశమంతటికీ తెలిసిన ఆర్థిక మంత్రి థామస్ ఐసాక్, ఇ.పి జయరాజన్ వంటి వారు ఎన్నికలలోనే పోటీ చేయలేదు. ఇప్పటికే రెండుసార్లు ఎన్నికల్లో గెలిచిన వారు మళ్లీ పోటీ చేయడం వద్దన్న సిపిఎం రాష్ట్ర కమిటీ నిర్ణయం దీనికి కారణమైంది. దీనివల్ల ఎన్నికలలో ఎల్‌డిఎఫ్ దెబ్బ తినవచ్చునని ఆ సమయంలో జోస్యాలు చెప్పినవారు ఎలా దెబ్బ తిన్నారో ఫలితాలు తేల్చాయి. అదే విధంగా మంత్రివర్గంలో పూర్తిగా కొత్తవారిని తీసుకోవాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. అందరూ కొత్తవారైతే ముఖ్యమంత్రి పినరయి వ్యక్తిగత ప్రాబల్యం పెరిగిపోతుందనే విశ్లేషణలు వాస్తవానికి కమ్యూనిస్టు పార్టీ పని పద్ధతిని తప్పుగా చూపే ప్రయత్నాలు మాత్రమే. కొత్తగా మంత్రులైన వారెవరూ పార్టీకి, రాజకీయాలకు కొత్తవారు కాదు. దీర్ఘకాలంగా వున్న వారే. బాలగోపాల్, రాజీవ్ రాజేశ్, వీణా జార్జి, బిందు వంటి వారంతా ప్రజా జీవితంలోనూ ఉద్యమంలోనూ సేవలందించిన వారే. సంస్థాగతం గానూ ప్రజా ప్రతినిధులుగానూ సమర్థత నిరూపించుకున్నవారే. కె.కె.శైలజ కూడా ఈ నిర్ణయంపై స్పందన అడిగినపుడు 'గతసారి మంత్రినైనప్పుడు నేను కొత్తదాన్నే కదా...' అని చక్కటి సమాధానమిచ్చారు. వీరిలో అత్యధికులు యువత కావడం స్వాగతించదగిన విషయం. సిపిఎం లో యువత లేదనీ పాత వారి మాటే చెల్లుతుందని ప్రచారం చేసేవారే కేరళ కమిటీ తీసుకున్న సాహసోపేత నిర్ణయాన్ని తప్పు పట్టడం ఆశ్చర్యం కలిగిస్తుంది. వాస్తవానికి మేయర్లుగా చిన్నవారిని ఎంపిక చేయడంతోనే ఈ ప్రక్రియ మొదలైంది. పార్టీలలో పాలనలో సమాజంలో తరాల మార్పును క్రమబద్దంగా ప్రోత్సహించడం ఒక బాధ్యతాయుత కర్తవ్యం.

ముందే మొదలైన ప్రచారం

వ్యవస్థాగతమైన నిర్ణయాలను వ్యక్తిగత కోణంలోకి మరల్చి కుశంకలు లేవనెత్తడం సహృదయులు హర్షించరు. కేవలం కె.కె. శైలజను మళ్లీ మంత్రిగా తీసుకోలేదనే ఒక్క అంశంపై శీర్షికలు ఇవ్వడం అలాంటి వ్యవహారమే. అప్పుడూ ఇప్పుడూ ఆమె సమిష్టి నిర్ణయాలలో భాగస్వామిగానే వుంటారు. ఆమె సలహాలు తీసుకుంటానని కొత్త మంత్రి వీణా జార్జి చెప్పారు కూడా. ఆమెకు మాత్రమే మినహాయింపు ఇవ్వడమంటే అప్పటి ఇతర సహచరుల సంగతేమిటి? అందుకే అలా చేయలేకపోయామని పినరయి సూటిగానే వివరించారు. నిజానికి కేరళ మీడియాలో కొందరు గౌరి అమ్మ మరణించిన నాటి నుంచే ఈ మీమాంస లేవదీశారు. సీనియర్ నాయకురాలైన గౌరీ అమ్మ ఒక దశలో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందుకు తొలగించినా ఆమె యుడిఎఫ్‌లో మంత్రిగా చేసినా ఆఖరి దశలో ఆ శక్తులతో విడగొట్టుకుని పాత ఒరవడికి దగ్గరయ్యారు. 1987లో గౌరి ముఖ్యమంత్రి అవుతారనే ఊహాగానాలతో మీడియా పతాక శీర్షికలివ్వడం వాటి ప్రచారమే. పార్టీ కమిటీ సమిష్టిగానే అప్పట్లో నయనార్‌ను ఎన్నుకున్నది. బోడిగుండుకూ మోకాలికి ముడి పెట్టినట్టు మహిళ అనే కోణంలో గౌరియమ్మ వ్యవహారానికి ఇప్పటి మంత్రివర్గంలో శైలజ లేకపోవడానికి పోలిక తేవడానికి పాకులాడుతున్నది. శశిథరూర్, మురళీధరన్ వంటి కాంగ్రెస్ నేతలకు శైలజ టీచర్‌పై ఎక్కడలేని అభిమానం పుట్టుకొచ్చింది. ఇది పార్టీ నిర్ణయమని ఆమెనే ప్రకటించడం వల్ల వారి పాచికలు పారలేదు. మీడియాలో కొందరు శైలజ విషయంలో కేంద్ర నాయకత్వం కూడా అసంతృప్తిగా వుందని కూడా కథలు రాస్తున్నారు. సిపిఎం కేంద్రీకృత ప్రజాస్వామ్య పద్ధతిని ప్రత్యర్థులు ఎంతగా వక్రీకరించినా కాంగ్రెస్, బిజెపి లేదా ప్రాంతీయ పార్టీలలో వలె ఏ ఒక్కరో నిర్ణయాలు తీసుకోవడం కుదరదు. నిజానికి శైలజ విషయంతోనే ప్రచారాలు ఆగలేదు. గతం నుంచి డివైఎఫ్ఐ అధ్యక్షుడుగా వున్న రియాజ్ మంత్రి అయితే...ఆయన ముఖ్యమంత్రి అల్లుడు కావడం గురించే మీడియా రాసింది. ఆర్ఎస్ఎస్ వాదులైతే మరో అడుగు ముందుకేసి ఇస్లామిక్ శక్తులకు ప్రభుత్వంలో చోటు కల్పించినట్టు వికృతారోపణలు చేశారు. కులం కోణాలు రాసినవారూ వున్నారు. ఇవన్నీ ఎల్‌డిఎఫ్ చారిత్రిక విజయం నుంచి దృష్టి మరల్చే దుష్ట యత్నాలే.

ఆచరణే సమాధానం

దేశంలో పాలక వర్గాల పైన, బిజెపి మతతత్వం పైనా కాంగ్రెస్ దివాళాకోరు పోకడల పైనా పోరాటానికి, వామపక్ష భావజాలానికి, ప్రత్యామ్నాయ శక్తులకు ముందు నిలిచే సిపిఎం... బడా మీడియాకు ఎప్పుడూ కంటగింపుగానే వుంటుంది. గతంలో తెలుగు నాట సుందరయ్య, బసవపున్నయ్యల పైన... జాతీయంగా లోగడ జ్యోతిబసు, హరికిషన్ సింగ్ సూర్జిత్, ప్రకాశ్ కరత్, సీతారాం ఏచూరి...ఇలా పార్టీలో కీలక పాత్ర పోషిస్తున్న వారిపైన ఆయా సమయాలలో ఏవో కట్టుకథలు, ప్రచారాలు సాగిస్తూ విశ్వాసం దెబ్బ తీయడానికి, తికమక పెట్టడానికి అటు బడా మీడియా ఇటు పాలకవర్గ నేతలు తంటాలు పడుతూనే వుంటారు. కేరళలో ఎల్‌డిఎఫ్ ఘన విజయం ముందు నుంచే వారి దాడి పినరయిపై కేంద్రీకృతమైంది. 'మోడీ ఇన్ మండు' (పంచెలో మోడీ) అని చిత్రిస్తూ అన్నిటికీ ఆయనే కారణమనీ ఆయన ఆధిపత్యమే సాగుతున్నదని మీడియా ప్రచారం చేస్తున్నది. తెలుగులోనూ పునర్ముద్రితమైన 'పీపుల్స్ డెమోక్రసీ' ఎడిటోరియల్ ఆయన గురించి సాగే ఈ ప్రచారాలను స్పష్టంగా తోసిపుచ్చింది.

# ప్రపంచాన్ని శాసించే అధికారం వీరికెవరిచ్చారు ?

జి-7 విదేశాంగ మంత్రులు విడుదల చేసిన ప్రకటన జూన్ సమావేశానికి ఎజెండాను నిర్దేశిస్తున్నది. చైనా, రష్యాలను ఒంటరిపాటు చేయడం, అమెరికాతో యూరోపియన్ యూనియన్ మరింత సన్నిహితంగా ఉంటూ, మిగతా ప్రపంచంపై పశ్చిమ దేశాల ఆధిపత్యానికి ఎదురులేకుండా చూడాలన్నది బైడెన్ ఎజెండా. అమెరికా అధ్యక్షునిగా బైడెన్ పగ్గాలు చేపట్టిన వెంటనే అంతర్జాతీయ వ్యవహారాల్లో అమెరికా తిరిగి జోక్యం చేసుకుంటుందని, అన్ని వ్యవహారాలను తానే శాసిస్తుందని అన్నారు. జి-7 విదేశాంగ మంత్రులు ఈ నెల మొదటి వారంలో లండన్‌లో సమావేశమై ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశారు. అందులో రష్యాను హానికరమైన దేశంగాను, చైనాను రౌడీ రాజ్యంగాను చిత్రించారు. చైనా వ్యతిరేక, రష్యా వ్యతిరేక అంశాలు-ఉయిగర్స్, తైవాన్, హాంకాంగ్, క్రిమియా, ఉక్రెయిన్ మున్నగువాటిని- ఆ ప్రకటనలో దట్టించారు. ఆ విధంగా వారు తమ మితవాద ఎజెండాను నగంగా బయటపెట్టుకున్నారు. విదేశాంగ మంత్రుల ప్రకటనలో పస ఏమీ లేదు. ఆ ప్రకటన ముగింపులో 'నియమబద్ధ అంతర్జాతీయ క్రమానికి' తామే అధినాయకులమన్నట్లుగా పేర్కొనడం జి-7 దేశాల అహంకార పూరిత ధోరణిని తెలియజేస్తోంది. అది చెప్పే నియమబద్ధ అంతర్జాతీయ క్రమం ఐక్యరాజ్యసమితి, దాని భద్రతా మండలితో కూడిన నిజమైన చట్టబద్ధ ప్రపంచ క్రమానికి విరుద్ధమైనట్టిది. అలాంటి జి-7 దేశాలకు తోకలా వ్యవహరించేందుకు భారత్ ఎందుకంత ఆసక్తి చూపిస్తున్నట్లు? జి-7 దేశాల సదస్సుకు ఆహ్వానితురాలిగా రమ్మంటే తగుదు నమ్మా అంటూ భారత్ పరుగులు తీయాల్సిన అవసరమేమిటి? ఇది మన ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టడం కాదా ? జి-7 సదస్సుకు భారత్ హాజరు కావడమంటే ఆ కూటమి చేసే నిర్ణయాలకు ఒక రకంగా చట్టబద్ధత కల్పించేందుకు తోడ్పడడమే. మాజీ వలసవాదులు, వలస లను స్థిరపరచుకున్న శక్తుల ప్రాపంచిక దృక్పథం మనకు కానీ, ఇతర ప్రపంచానికి కానీ ఏం అవసరం? బ్రిటన్‌కు మానవ హక్కుల గురించి మాట్లాడే హక్కును మనమెందుకు గుర్తించాలి? దాని చరిత్రంతా మానవ హక్కుల ఉల్లంఘనలు ఎవరికి తెలియవు ?

భారత్‌కు ఇబ్బందికరంగా పరిణమించిన అంశమేమిటంటే జి-7 విదేశాంగ మంత్రుల సమావేశానికి వెళ్లిన భారత ప్రతినిధి బృందంలో ఇద్దరికి పాజిటివ్ వస్తే విదేశాంగ మంత్రి జైశంకర్‌తో సహా యావత్ ప్రతినిధి బృందాన్ని స్వీయ ఐసొలేషన్‌లో ఉంచారు. దీంతో వారు సమావేశానికి దూరమయ్యారు. జి-7కూటమిలో ఉండేదెవరు? వివిధ అంశాలపై మాట్లాడే అధికారం వారికెవరిచ్చారు? జి-7 అనేది అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్ , ఇటలీ, కెనడా వంటి పశ్చిమ దేశాలతో ఏర్పడిన కూటమి. ఈ భూమండలంపై నాగరికులం తామేనని, ప్రపంచం ఎలా నడవాలో శాసించే అధికారం తమకే ఉందనేది వీరి భావన. యూరోపియన్ యూనియన్ తరపున ఇయు కమిషన్ అధ్యక్షుడు జి-7కి ప్రాతినిధ్యం వహిస్తారు. ఇయు మండలి చైర్మన్ శాశ్వత అతిథిగా వుంటారు. అలాగే నాటో లోని అన్ని సభ్య దేశాలకు జి-7 ప్రాతినిధ్యం వహిస్తుంది. జి-7 అనేది నాటోకు రాజకీయ ముఖం లాంటిది. ఇంకా సూటిగా చెప్పాలంటే 2019లో ఒక పరిశీలకుడు వ్యాఖ్యానించినట్లు పైకి అది ఎన్ని ముఖోటాలు ధరించినప్పటికీ దాని అసలు స్వరూపం దాచేస్తే దాగేది కాదు. శ్వేత జాతి ఆధిపత్యాన్ని కాపాడుకునేందుకు అది విశ్వ ప్రయత్నం చేస్తోంది. జూన్‌లో కార్న్‌వాల్ (బ్రిటన్) లో జరిగే జి-7 శిఖరాగ్ర సదస్సుకు సన్నాహకంగా జరిగిందే ఈ విదేశాంగ మంత్రుల సమావేశం. జి-7 విదేశాంగ మంత్రులు విడుదల చేసిన ప్రకటన జూన్ సమావేశానికి ఎజెండాను నిర్దేశిస్తున్నది. చైనా, రష్యాలను ఒంటరిపాటు చేయడం, అమెరికాతో యూరోపియన్ యూనియన్ మరింత సన్నిహితంగా ఉంటూ, మిగతా ప్రపంచంపై పశ్చిమ దేశాల ఆధిపత్యానికి ఎదురులేకుండా చూడాలన్నది బైడెన్ ఎజెండా. అమెరికా అధ్యక్షునిగా బైడెన్ పగ్గాలు చేపట్టిన వెంటనే అంతర్జాతీయ వ్యవహారాల్లో అమెరికా తిరిగి జోక్యం చేసుకుంటుందని, అన్ని వ్యవహారాలను తానే శాసిస్తుందని అన్నారు. ట్రంప్ 'అమెరికా ఫస్ట్' విధానం, అలాగే యూరప్, జపాన్, దక్షిణ కొరియాల్లో నాటో బలగాలకు అయ్యే లక్షలాది డాలర్ల ఖర్చులో తమ వంతు వాటా చెల్లించాలంటూ వదిలేసిన పాత్రను తాను తిరిగి చేపడతానని అన్నారు. ప్రచ్ఛన్న యుద్ధంలో ఓడిపోయిన దేశానికి ఎంత ప్రతిపత్తి ఉంటుందో అంతే ప్రతిపత్తి రష్యాకు ఉంటుంది. అంతకు మించి ఎలాంటి పాత్ర దానికి ఉండదని అమెరికా, నాటో దేశాలు పుతిన్ కు స్పష్టం చేశాయి. అంటే దాని పాత్ర జూనియర్ భాగస్వామికే పరిమిత మని, రష్యా దీనిని అంగీకరించక తప్పదని అన్నాయి. ఎల్సిన్ హయాంలో మాదిరే పశ్చిమ దేశాల పెట్టుబడుల ప్రవేశానికి రష్యా ఆర్థిక వ్యవస్థ తలుపులు బార్లా తెరవాలని, ఆ దేశంలోని వనరులను కొల్లగొట్టుకు పోయేందుకు వీలు కల్పించా లని జి-7 దేశాల కూటమి ఒత్తిడి తెస్తున్నది. అలా కాకుండా యూరప్‌లో తనకంటూ ఒక స్థానాన్ని కలిగి ఉండడం కోసం పుతిన్ యత్నిస్తున్నారు. అయినా ఆయత్నాలు ఫలించడం లేదు. సోవియట్ యూనియన్‌కు ఇచ్చిన హామీకి భిన్నంగా నాటో ఇప్పుడు తూర్పు దేశాలకు విస్తరించాలని చూస్తోంది. జర్మనీ దాటి నాటో విస్తరించ బోదని గతంలో సోవియట్ యూనియన్‌కు అది హామీ ఇచ్చింది. ఆ హామీని అది ఎన్నడూ గౌరవించిన పాపాన పోలేదు. బాల్టిక్ దేశాలలోను, పోలండ్ లోను నాటో తన క్షిపణి బ్యాటరీలను నెలకొల్పింది. రష్యా సరిహద్దు సమీపంలో ని బాల్టిక్ దేశాలతో గల సరిహద్దు వద్ద తరచూ సైనిక విన్యాసాలు నిర్వహి స్తున్నది. దీనికి భిన్నంగా రష్యా తన సరిహద్దుకు లోపల సైనిక విన్యాసాలు జరుపుకుంటే రుమేనియా, పోలండ్ నానా యాగీ చేస్తాయి. యూరప్, మధ్య ఆసియా, పశ్చిమాసియా ప్రాంతాల్లో రష్యా ఒక బలమైన సైనిక శక్తిగా తిరిగి అవతరిస్తూ నాటోకి గట్టి సవాల్ విసురుతున్నది. రష్యా మిలిటరీ బలగాలు, దాని అణ్వాయుధ సంపత్తి తమకు వ్యూహాత్మక ముప్పుగా పరిణమిస్తుందని పశ్చిమ దేశాలు ప్రచారం చేస్తున్నాయి. రష్యా గ్యాస్, చమురు యూరప్ దేశాలకు అవసరం. హైడ్రో కార్బన్ వనరులు యూరప్‌కు దగ్గరగా అందుబాటులో ఉండేవి రష్యా నుంచే. రష్యాను ఆర్థికంగా బహిష్కరించాలని అమెరికా యూరోపియన్ యూనియన్‌పై ఒత్తిడి పెంచుతున్నది. ఈ విషయమై తన మిత్ర పక్షం జర్మనీని బెదిరించేందుకు సైతం వెనుకాడ లేదు. సముద్రం గుండా వేసిన నార్డ్ స్ట్రీమ్ పైపు లైన్‌పై ఆంక్షలు విధిస్తామని అమెరికా బెదిరిస్తున్నది. రష్యాతో కయ్యంలో ఇయు దేశాలను రంగంలోకి దింపేందుకు జి-7ని అమెరికా ఒక పావుగా ఉపయోగించుకుంటున్నది. అబద్ధాల కోరు ఎల్సిన్ హయాంలో లాగే రష్యా రోజురోజుకీ కుంగిపోతుందని అమెరికా తలచింది. కానీ, రష్యా అటు ఆర్థికంగాను, ఇటు మిలిటరీ పరంగాను తనను తాను పటిష్టపరచుకునేందుకు యత్నిస్తోంది. సిరియాలో తన సత్తాను చాటుకుంది. నాటో కూటమి తన రెండో దాడిని చైనాపైకి ఎక్కుపెట్టింది.ఆసియాలో ముఖ్యంగా ఆగేయాసియా, తూర్పు ఆసియాపై యుద్ధానికి కాలు దువ్వుతోంది. చైనాను కట్టడి చేసేందుకు సముద్రాలపై తన అజమాయిషీని ఉపయోగించుకోవాలని అమెరికా చూస్తున్నది. చైనా కట్టడికి ఒబామా 'పైవోట్ ఆసియా' పేరుతో వ్యూహం పన్నాడు. దానిని ఇప్పుడు ఇండో-పసిఫిక్ వ్యూహం అని పిలుస్తున్నారు. పేరులో మార్పు తప్ప దాని సారంలో ఎలాంటి మార్పు లేదు. 2028 నాటికి చైనా అమెరికాను దాటి ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతోంది. కాబట్టి చైనాను దెబ్బ తీయడానికి ఈ ఇండో- పసిఫిక్ వ్యూహాన్ని అమెరికా ముందుకు తెచ్చింది. చైనాకు చెందిన పలు హైటెక్ కంపెనీలపై అమెరికా పలు ఆంక్షలు విధించింది. దీనిద్వారా చైనా అభివృద్ధిని అడ్డుకోవచ్చని అది భావించింది. స్వేచ్ఛా నావికాయానం పేరుతో దక్షిణ చైనా సముద్రంలో తన నావికా శక్తిని ప్రదర్శిస్తున్నది. అటువంటి పనే ఇటీవల లక్షద్వీప్ లోని ప్రత్యేక ఆర్థిక మండలి పరిధిలోని భారత సముద్ర జలాల్లో అమెరికా యుద్ధ నౌక అక్రమంగా ప్రవేశించింది. లండన్‌లో జరిగిన జి-7 విదేశాంగ మంత్రుల సమావేశం వచ్చే నెలలో జరిగే దాని ప్రభుత్వాధినేతల సమావేశం ఎజెండా ఒక్కటే. రష్యా, చైనాలకు వ్యతిరేకంగా అక్షరాజ్యాల కూటమిని పటిష్టపరచుకోవడం. రష్యాపై ఆర్థిక ఆంక్షలు, చైనాపై టెక్నాలజీ పరమైన ఆంక్షలు విధించడం, గ్లోబల్ ఆర్థిక వ్యవస్థపై ఉన్న తన పట్టును ఉపయోగించుకుని రష్యా, చైనాలను ప్రపంచ ఆర్థిక వ్యవస్థ నుంచి వేరు చేయాలని చూస్తున్నది. ఆ విధంగా చైనాను




ప్రపంచ ఆర్థిక శక్తిగా ఎదగనీయకుండా దాని అభివృద్ధిని కుంటుపడేలా చేయొచ్చని అమెరికా భావిస్తున్నది. దీనికి రెట్టింపు స్థాయిలో రష్యా, చైనా స్పందన ఉన్నది. ఈ రెండు దేశాలు ఒకదానికొకటి పరస్పరం సహకరించుకుంటూ మరింత దగ్గర కావాలని నిర్ణయించుకున్నాయి. రష్యా ఇప్పటికీ ఒక ప్రధాన సైనిక శక్తిగా ఉన్నది. అమెరికా బెదిరింపులకు అది తలొగ్గే ప్రశ్నే లేదు. మరో వైపు చైనా ప్రపంచ వ్యాను ఫ్యాక్టరీగా ఇప్పటికే అవతరించింది. తన పారిశ్రామిక, సాంకేతిక పునాదిని బాగా పటిష్టపరచుకున్నది. దానికి ఉన్న ఏకైక బలహీనత చిప్ తయారీ రంగంలో వెనుకబాటు. అయితే 5జి, అరుదైన ఎర్త్ ప్రొడక్షన్ బ్యాటరీలు వంటి పలు రంగాల్లో అమెరికా కన్నా చైనా చాలా ముందున్నది. వ్యూహాత్మక పోటీలో అమెరికా బలహీనత స్పష్టమే. అమెరికా నావికా శక్తిగా ఉండగా, రష్యా, చైనాలు పదాతి దళాల్లో బలీయమైన శక్తిగా ఉన్నాయి. దీనికి తోడు చైనా వాణిజ్యరంగంలో చేపట్టిన బెల్ట్ అండ్ రోడ్ ఇనీషియేటివ్ (బిఆర్ఐ) మధ్య ఆసియా, తూర్పు యూరోపియన్ దేశాల అభివృద్ధికి చోదక శక్తిగా ఉన్నది. జర్మనీ, ఇతర పశ్చిమ దేశాలకు విస్తరించడం ద్వారా యురేసియా ప్రాంత ప్రజలకు ప్రత్యామ్నాయ అవకాశాలను చైనా చూపుతున్నది. బ్రిటన్ పూర్తిగా అమెరికన్ ఇండో-పసిఫిక్ విజన్‌తో షరీకైంది. జర్మనీ, ఫ్రాన్స్ వంటి దేశాలు యురేసియన్ మార్కెట్‌లో ప్రధాన శక్తిగా ఇప్పటికే ఉన్నాయి. ఉక్రెయిన్ సంక్షోభంలో ఇయు నిర్వహించిన పాత్రను పరిశీలించినా ఇది అర్థమవుతుంది. అలాంటప్పుడు భారత్ ఎందుకు అమెరికా, బ్రిటన్ల వెంట పరుగులు తీయాలి, అవి ముందుకు తీసుకొచ్చిన ఇండో-పసిఫిక్ వ్యూహంలో ఎందుకు భాగస్వామిగా చేరాలి? దక్షిణ చైనా సముద్రంలో అమెరికా స్వేచ్ఛా నావికా యానాన్ని, దక్షిణ చైనా సముద్రం ప్రపంచానికంతటికీ కామన్‌గా చెందుతుందనే దాని వాదనను భారత్ సమర్థిస్తుందా?


Page No. 2

ఆశయాలు

**ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి**

1. చట్టపరమైన రిజర్వేషన్స్ అమలుకు నోడల్ మానిటరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయుట.
2. ప్రైవేట్ రంగంలో నడిచే అన్ని సంస్థలలో రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయుట, వాటి వివరాలను సంస్థ నోటీస్ బోర్డులలో పెట్టి సమాచార హక్కు చట్టం (RTI ACT) పరిధిలో ఉంచుట.
3. కులనిర్మూలనలో భాగంగా జనాభా గణనలో "సమతా కులం" అనే పేరు మీద ఒక కొత్త కులాన్ని చేర్చి, వారికి ఆర్థిక, సామాజిక రంగాలలో ప్రాధాన్యతను ఇస్తూ, కులాంతర వివాహం చేసుకున్నవారికి ప్రాణ, ఆస్తి, సామాజిక రక్షణ కల్పించడానికి బాధ్యత వహించడం. కులనిర్మూలన కోసం "సమతా కులమే" ఏకైక కులంగా ఉంచుట.
4. నిరుద్యోగ నిర్మూలన కొరకు 7వ తరగతి నుండి పిజి చేసిన ప్రతి నిరుద్యోగులకు వారికి ఇష్టమైన ఉద్యోగ, వ్యాపార రంగాలలో స్టైఫండ్‌తో కూడిన శిక్షణ అవకాశాలను కల్పించుట.
5. అన్ని ప్రభుత్వ పాఠశాలలను, రెసిడెన్షియల్ స్కూల్స్‌గా మార్చి, అందరికి ఉచిత నిర్బంధ విద్యను అందించుట.
6. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరను ముందుగానే ప్రకటిస్తూ, విపత్కర పరిస్థితుల్లో కౌలు రైతు / రైతుకు నష్టపరిహారం చెల్లించుట.
7. భూమి లేని రైతులందరికి నాలుగు ఎకరాల భూమి ఇచ్చుట
8 భారతదేశ ఆర్థిక అభివృద్ధిలో ప్రతిపౌరుడిని భాగస్వామిగా చేస్తూ దేశం వదిలి పారిపోని బహుజనులకు వారి వ్యాపార వ్యవసాయ రంగాలకు గాను రూ. 2,00,000/- (అక్షరాలా రెండు లక్షల రూపాయలను) హామి లేని ఋణాన్ని కేవలం ఆధార్ కార్డు ఆధారంగానే ఇచ్చి, చెల్లింపులనంతరం రెట్టింపు ఋణాలిచ్చి ప్రోత్సాహించుట.
9. రాష్ట్ర ముఖ్యమంత్రి నుండి చిరు ఉద్యోగి వరకు అందరూ విధిగా ప్రభుత్వా ఆసుపత్రిలోనే చికిత్స చేయించుకొనుట.
10. ప్రతి పూరిగుడిసెను విశాలమైన వీదులలో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పక్కా గృహాలను నిర్మించుట.
11. అన్ని సమస్యలకు మూలకారణం అయిన "మద్యపానాన్ని" పూర్తిగా నిషేదించుట.
12. మతం మారినా కులం మరాదు కాబట్టి రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛను ఎస్సీలకు వర్తింపచేయుట.
13. కార్మికులకు, కర్షకులకు, వలస కూలీలకు, వ్యవసాయ కూలీలకు, రూ. 50,00,000/- విధిగా జీవిత భీమాను కల్పించుట.
14. కుటీర పరిశ్రమలను పెట్టాలనే ఆసక్తివున్నవారికి మౌళిక వసతులు కల్పించి, వాటిని అద్దెకిచ్చి వారి ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించుట.
15. భూమిలేని ముస్లింలకు, కిష్టియన్‌లకు మరియు హిందువులకు ఆయా సంస్థల ఆధీనంలో గల భూములను పంచుట.
16. దేవాదాయ భూములను, భూమిలేని పేద రైతులకు కౌలుకు ఇచ్చుట.
17. రాష్ట్ర పోలీస్ వ్యవస్థను ఒక ప్రత్యేక సంస్థగా రూపొందించుట.
18. ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తెచ్చి సమోదైన ప్రతి ఒక ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా కు చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా ప్రపోర్షనేట్‌గా ప్రభుత్వ అడ్వర్టైజ్‌మెంట్స్‌ను ఇచ్చి ప్రోత్సాహించుట.
19. రాజకీయ, వ్యాపార, ఉద్యోగ రంగాలలో లంచం ఇచ్చే అవినీతి పరులను పాము కంటే విషపూరితమైన వ్యక్తిగా భావించుట.
20. ఎన్నికల్లో డబ్బులు పంచే వ్యక్తులను, ఆయా కుటుంబాలను ఎన్నికల్లో పోటి చేయకుండా, పోటీకి అనర్హులుగా ప్రకటించుట. రాజకీయ పార్టీల రిజిస్ట్రేషన్ రద్దు చేయుట.

**అసక్తి ఉన్నవారు సంప్రదించగలరు**

**ఆంధ్రప్రదేశ్**

డా॥ ప్రత్యూష సుబ్బారావు కన్వీనర్, 9030644440
డా॥ పి. పరమ శివన్, 9440077239
నమ్మి అప్పారావు 9440137451
అమిరిశెట్టి శ్రీధర్ 9491664469
దేవి 9394668555
యం. కమలాకర్ రావు, 9393921011
సొంటి నాగరాజు, 9959488555
కె. హనుమంత్‌రావు ముదిరాజ్ 9392004473
అనుశ్చచంద్ర ప్రసాద్ 7989747376

**తెలంగాణ**

మల్లెల రామనాథం, 9346939481
అరెపల్లి రాజేందర్, 9440918371
డా॥ గుండు కిష్టయ్య ముదిరాజ్, 9948335870
నాగుల శ్రీనివాస్ యాదవ్, 9849170810
లాల్ కృష్ణ ప్రసాద్, 9949479292
రమ్య కురుమ,
ఉప్పు సత్యనారాయణ, 8688300704
డి. గోవర్ధన్, 9963300551

**Central Working Committee Members :**

జె.బి. రాజు బహుజన IIS-vrs
నిశాంత్ బహుజన
డా॥ గూడూరు సీతామహాలక్ష్మీ 8008840506
గుంజి నరసింహా రావు 7995914086
దూలపల్లి వాణి 8019033885

నేషనల్ కన్వీనర్ డా॥ కె. శివభాగ్యారావు బహుజన IRS-vrs

జై భీమ్... జై ఫూలే... జై భారత్



# ఓటీటీలోకి అక్షయ్ సినిమా? నిజమేనా?

కరోనా లాక్డౌన్ ఎఫెక్ట్ సినీ రంగం మీద భారీ ప్రభావం చూపిందన్న విషయం తెలిసిందే. ఇప్పటికే పలు భారీ బడ్జెట్ సినిమాలు ఓటీటీలో విడుదలయ్యాయి. కరోనా దెబ్బకు చాలా థియేటర్లు మూతపడ్డాయి. సింగిల్ స్క్రీన్ థియేటర్ల పరిస్థితి కరోనాకు ముందే దయనీయంగా ఉండేది. కరోనా దెబ్బకు అవి కోలుకోలేని దెబ్బ తిన్నాయి. చాలా థియేటర్లను ఫంక్షన్హాల్స్గా మార్చేశారు. ఓ దశలో మల్టిపెక్స్ థియేటర్ల పరిస్థితి కూడా అయిపోయినట్టేనని.. ఇప్పుడంతా డిజిటల్ యుగం అని ప్రచారం ఊపందుకున్నది. ఇప్పుడు ఓటీటీదే భవిష్యత్ అంతా అని ప్రచారం సాగింది.అయితే అన్లాక్ ప్రక్రియతో థియేటర్లు తెరుచుకోవడంతో.. మళ్లీ పాతరోజులు వచ్చేశాయి. చాలా థియేటర్లు ప్రేక్షకులతో కళకళలాడాయి. థియేటర్లలో చూసిన మజా.. ఇంట్లో కూర్చోని చూస్తే రాదని చాలా మంది సినీ ప్రేక్షకులు అభిప్రాయపడ్డారు. వెరసి థియేటర్లకు జనం పోటెత్తారు. చాలా చిత్రాలకు భారీగా కలెక్షన్లు వచ్చాయి. హమ్మయ్య సినీ రంగం బతికిపోయిందని అంతా భావించారు.కానీ ఇంతలోనే మళ్లీ కరోనా సెకండ్ వేవ్ వచ్చేసింది. దీంతో సినీ రంగం కుదేలయ్యింది. ప్రస్తుతం థియేటర్లు ఓపెన్ అయ్యే పరిస్థితి లేదు. ఒకవేళ తెరిచినా ప్రేక్షకులు వెళతారో? లేదో? డౌటే. ఎందుకంటే ప్రస్తుతం కరోనా మహమ్మారి విజృంభణ ఓ రేంజ్లో ఉంది.ఈ క్రమంలో బాలీవుడ్ బడా స్టార్ అక్షయ్ కుమార్ నటించిన భారీ చిత్రం.. 'బెల్ బాటమ్' ఓటీటీలో విడుదల కాబోతోందని ప్రచారం సాగుతోంది. ఇందుకు కారణం గతంలో అక్షయ్ నటించిన పలు చిత్రాలు ఓటీటీలో రిలీజ్ అయ్యాయి.అయితే ఈ ప్రచారాన్ని అక్షయ్ ఖండించారు.'నా సినిమా కోసం ఎదురుచూస్తున్న ప్రేక్షకులకు ధన్యవాదాలు. అయితే బెల్బాటమ్ చిత్రం ఓటీటీలో విడుదల చేయాలా? వద్దా? అనే విషయంపై ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. త్వరలోనే చిత్ర నిర్మాతలు ఈ విషయంపై నిర్ణయం తీసుకుంటారు' అని ఆయన పేర్కొన్నారు.మరోవైపు అక్షయ్ 'సూర్యవంశీ' అనే సినిమాలో నటిస్తున్నాడు. గతేడాది మార్చిలో ఈ సినిమా రిలీజ్ కావాల్సిఉంది. కానీ కరోనా లాక్డౌన్ ఎఫెక్ట్ తో విడుదలకు నోచుకోలేదు. ఈ ఏడాది ఏప్రిల్ లో రిలీజ్ చేయడానికి ఏర్పాట్లు చేశారు. కానీ కరోనా సెకెండ్ వేవ్ వచ్చేసింది. దీంతో ఈ సినిమా విడుదలపై కూడా సందిగ్ధం నెలకొన్నది.

## మరో సారి సెన్సేషన్ క్రియేట్ చేసిన 'బుట్ట బొమ్మ'



మ్యూజిక్ డైరెక్టర్ తమన్ కెరీర్ 'అలవైకుంఠపురములో' ముందు ఆ తర్వాతగా చెప్పొచ్చు. ఎందుకంటే ఆ సినిమాలోని పాటలు సృష్టించిన సెన్సేషన్ అంతా ఇంత కాదు. ముందుగా ఈ సినిమా నుంచి విడుదలైన సామజవరగమన సాంగ్ సూపర్ హిట్ గా నిలిచి ఆ సినిమాకు భారీ బజ్ క్రియేట్ చేసింది. ఆ తర్వాత విడుదలైన సాంగ్స్ బుట్ట బొమ్మ రాములో రాములా.. దాని కంటే సూపర్ హిట్ గా నిలిచాయి.ఇక బుట్ట బొమ్మ సాంగ్ గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. ఈ సాంగ్ కు కాలు కదపని హీరోహీరోయిన్ లేదు. టిక్ టాక్ లో అయితే ఈ పాట మోత మోగింది. పలువురు బాలీవుడ్ హీరోయిన్లు బుట్ట బొమ్మ సాంగ్ కి తమదైన స్టయిల్లో స్టెప్పులు వేసి అలరించారు. ఇక ఆస్ట్రేలియా స్టార్ క్రికెటర్ వార్నర్ అయితే తన భార్య తో కలిసి బుట్ట బొమ్మ సాంగ్ కు డ్యాన్స్ వేసి టిక్ టాక్ లో అప్ లోడ్ చేశాడు. వీరు వారు అని కాదు సెలబ్రిటీలు అందరూ బుట్ట బొమ్మ సాంగ్ కు ఫిదా అయిపోయారు. ఇక యూట్యూబ్లో ఈ సాంగ్ చరిత్ర సృష్టిస్తోంది. ఇప్పటికే అత్యధిక వ్యూస్ సాధించిన సాంగ్ గా రికార్డులు క్రియేట్ చేసిన 'బుట్ట బొమ్మ ' తాజాగా మరో రికార్డు క్రియేట్ చేసింది. బుట్ట బొమ్మ సాంగ్ ఫోర్ మిలియన్ల లైక్స్ సాధించి సరికొత్త చరిత్ర సృష్టించింది. తెలుగులో ఇప్పటి వరకు ఏ పాట ఇన్ని లైక్స్ పొందలేదు. అలాగే బుట్టబొమ్మ వీడియో సాంగ్ కూడా యూట్యూబ్ లో ఇప్పటిదాకా 615 మిలియన్ల వ్యూస్ సాధించి ఏ తెలుగు సినిమా పాటకు అందనంత ఎత్తులో దూసుకుపోతోంది. అలాగే రాములో రాములా వీడియో సాంగ్ కూడా 360 మిలియన్ల వ్యూస్ సాధించడంతో పాటు టూ మిలియన్ల లైక్స్ వచ్చాయి. ఫిదా సినిమాలోని 'వచ్చిందే మెల్లా మెల్లగ వచ్చిందే ' వీడియో సాంగ్ యూట్యూబ్ లో బుట్ట బొమ్మ తర్వాత స్థానంలో ఉంది.

# పాపులర్ డైరెక్టర్ ఆరేళ్లకు పునరాగమనం



దర్శకుడు-నిర్మాత వై.వి.ఎస్ చౌదరి కెరీర్ జర్నీ గురించి తెలిసినదే. ఆయన చివరి థియేట్రికల్ విడుదల సాయి ధరం తేజ్ మ్యూజికల్ ఎంటర్ టైనర్- రేయ్. 2015లో ఈ చిత్రం విడుదలైంది. భారీ హైప్ మధ్య విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద బిగ్ ఫ్లాపైంది. అప్పటి నుండి వై.వి.ఎస్ చౌదరి సైలెన్స్ ని కొనసాగిస్తున్నారు. కానీ ఇప్పుడు 6 సంవత్సరాల తరువాత టాలీవుడ్ లో రీఎంట్రీ కోసం సిద్ధంగా ఉన్నారు.వై.వి.ఎస్ చౌదరి యూత్ ఫుల్ రొమాంటిక్ ఎంటర్ టైనర్లతో పాపులరయ్యారు. ఇప్పుడు కూడా మరోసారి తెలుగు సంస్కృతి సంప్రదాయాలను హైలైట్ చేస్తూ ఓ సినిమా తీసేందుకు రెడీ అవుతున్నారు. ఈ చిత్రంతో ఓ కొత్త తెలుగు అమ్మాయిని కథానాయకురాలిగా పరిచయం చేయనున్నారని తెలిసింది.ఇంకా కథానాయకుడి గురించి దర్శకుడు రివీల్ చేయలేదు. %ూ% చౌదరి స్నేహితులు ఈ ప్రాజెక్టును నిర్మిస్తారని సమాచారం. మహమ్మారి తగ్గిన తర్వాత ఈ ప్రాజెక్ట్ సెట్స్ పైకి వెళుతుంది. %--%శ్రీ సీతారాముల కళ్యాణం చూతము రారండి%--% కొత్త వాళ్లతోనే తెరకెక్కించి బ్లాక్ బస్టర్ అందుకున్న వైవియస్ ఆ తర్వాత %--%లాహిరి లాహిరి లాహిరిలో%--% చిత్రంలో ఆదిత్య ఓం- అంకిత జంట నడుమ రొమాంటిక్ ఎపిసోడ్స్ ని అంతే గొప్పగా తెరకెక్కించారు.

## ఉదయిస్తున్న సూర్యుడిని డామినేట్ చేస్తున్న 'చందమామ' అందం

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ చందమామ కాజల్ అగర్వాల్ వయసు పెరుగుతున్నా కొద్దీ మరింత అందం పెరుగుతున్నట్లుగా అనిపిస్తుంది. చందమామలాంటి అందం అంటూ చందమామ సినిమా తో అనిపించుకున్న కాజల్ ఆ తర్వాత మగధీర సినిమాతో టాప్ స్టార్ హీరోయిన్ గా మారిపోయి అందంకు అందం.. అభినయంకు అభినయం అన్నట్లుగా కాజల్ సుదీర్ఘ కాలం పాటు కెరీర్ లో దూసుకు పోతుంది. అందం మరియు అభినయం విషయంలో తనకు తానే సాటి అన్నట్లుగా ఉండే ముద్దుగుమ్మ కాజల్ అగర్వాల్ తాజాగా ఇన్ స్టా గ్రామ్ లో షేర్ చేసిన ఫొటో సోషల్ మీడియాలో ట్రెండ్డింగ్ లో ఉంది.నెట్టింట ఉదయిస్తున్న సూర్యుడి ముందు కాజల్ నిల్చున్న ఫొటో అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. అందమైన ఉదయిస్తున్న సూర్యుడు చందమామ వంటి కాజల్ అందం ముందు చిన్నబోయాడు అనిపిస్తుంది. ఎర్రటి సూర్యుడు అద్భుతంగా బ్యాక్ గ్రౌండ్ లో ఉండగా అంతకు మించిన అందంతో కాజల్ నిల్చుని ఉందంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. పెళ్లి తర్వాత కాజల్ మరింత అందంగా తయారవుతుందే అంటున్నారు. ప్రస్తుతం ఈమె తెలుగు మరియు తమిళంలో వరుసగా సినిమాలు చేస్తూనే ఉంది. మరో వైపు వెబ్ సిరీస్ లు కూడా ఈమె చేస్తోంది.





## బాలయ్య హీరోయిన్ దాతృత్వం

హీరోలు.. హీరోయిన్స్ రీల్ పై మాత్రమే గొప్పగా కనిపిస్తారు... వారి దాతృత్వం సినిమాల వరకే పరిమితం అనే అభిప్రాయం ఉండేది. కాని ఈమధ్య కాలంలో కరోనా మరియు ఇతర ప్రకృతి విపత్తుల సమయంలో తమ దాతృత్వంను చాటుకుంటున్నారు. హీరోలు హీరోయిన్స్ కాకుండా ఇతర టెక్నీషియన్స్ నటీ నటులు కూడా తమవంతు సాయంను పేదలకు అందిస్తూ తమ మంచి మనసును చాటుకుంటున్నారు. తమకు ఉన్నదాంట్లో కొంత అయినా సేవ చేయాలనే ఉద్దేశ్యంతో ఈ సమయంలో ఆకలితో అలమటిస్తున్న వారి ఆకలిని కొందరు తీర్చుతున్నారు.బాలీవుడ్ కు చెందిన పలువురు హీరోయిన్స్ ప్రస్తుతం ముంబయిలో ఉన్న పరిస్థితుల నేపథ్యంలో పేదల ఆకలి తీర్చేందుకు ముందుకు వస్తున్నారు. ఇటీవలే ఒక హీరోయిన్ కరోనా కారణంగా లాక్ డౌన్ అమలు అవుతుండటంతో జీవనోపాది కోల్పోయిన పేదలకు ఆహారం మరియు నిత్యావసరాలు పంపిణీ చేసింది. ఇంకా పలువురు హీరోయిన్స్ కూడా ఫుడ్ ప్యాకెట్స్ ను పంపిణీ చేస్తున్నారు. తాజాగా బాలకృష్ణ హీరోయిన్ సోనాల్ చౌహాన్ కూడా తనవంతు సాయంను చేసి తన మంచి మనసును చాటుకుంది.ఇటీవల సంభవించిన తౌక్తే తుఫాన్ వల్ల నిరాశ్రయులు అయ్యి ఉపాది కోల్పోయిన వారికి సోనాల్ చౌహాన్ సాయంగా నిలిచింది. ముంబయిలోని జూహూ సమీపంలో ఉన్న శనిదేవ్ గుడి ప్రాంగణంలో ఉంటున్న నిరుపేదలకు ఆహారంను అందించింది. స్వయంగా ఆమె వెళ్లి పలువురికి ఆహారంను అందించడంతో పాటు వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకుంది. సోనాల్ మంచితనంను స్థానికులు ప్రశంసించారు.

# చరణ్ తో సామానమైన డైట్ డిటాక్స్ ప్రక్రియ!!



మెగాస్టార్ చిరంజీవి 60 ప్లస్ ఏజ్ లోనూ చరణ్ అంత ఎనర్జిటిక్ గా నటించేస్తున్నారు. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో యువహీరోలకు రఫ్ కాంపిటీషన్ గా మారారు. పైగా లుక్ పరంగానూ ఎక్కడా తగ్గడం లేదు. బాస్ ఫ్రేమ్ లోకొస్తే యూత్ ఊగిపోతోంది. ఈ ఏజ్ లో ఆయనలో అంతటి ఎనర్జీ ఎలా సాధ్యమవుతోంది. ఆ ఛేంజోవర్ ఎలా సాధ్యం? ఈ సందేహాలన్నిటినీ కొరటాల తీర్చేశారు.ఆచార్య చిత్రం కోసం మెగాస్టార్ పూర్తిగా తన లుక్ ని మార్చేశారు. అందుకోసం ఆయన ఈ లాక్ డౌన్ సమయంలో కఠోరంగా శ్రమించారు.సైరా తరువాత చిరంజీవి గారు పాత రూపానికి మారడానికి రెండు నెలల విరామం కోరుకున్నారు. అతను డిటాక్స్ సెంటర్ వెల్నెస్ రిసార్ట్ కు వెళ్లి సూపర్ ఫిట్ గా తయారయ్యారు అని కొరటాల వెల్లడించారు.లాక్ డౌన్ సమయంలో మరింతగా ఆయన స్లిమ్ అయ్యారు. తర్వాత చరణ్ తో కలిసి ఆచార్య చిత్రీకరణలో పాల్గొన్నారు. చరణ్ నటించిన రెండు షాట్లను చూశాక మరింత ఫిట్ గా ఉండాలని నిర్ణయించుకున్నారు. చరణ్ ఉండే అదే కుటీరంలోనే చిరు ఉండేవారు. వారు ఒకరికొకరు చిట్కాలను పంచుకుంటారు. ఒకే ఆహారాన్ని తింటారు. కలిసి పని చేస్తారు. చరణ్ తో కలిసి పనిచేసిన విధానం తప్పుపట్టలేనిది అని కొరటాల తెలిపారు.నిజానికి మే 13న ఆచార్య రిలీజ్ కావాల్సి ఉన్నా పెండింగ్ షూట్ వల్ల కుదరలేదు. ప్రస్తుతం లాక్ డౌన్ ముగిశాక షెడ్యూల్స్ ని ప్లాన్ చేస్తున్నారు. ప్రతిదీ అనుకూలంగా ఉంటే ఆచార్య ఆగస్టు 13న విడుదలయ్యేందుకు ఆస్కారం ఉందని చెబుతున్నారు. కానీ చిత్రబృందం అధికారికంగా ప్రకటించాల్సి ఉంటుంది.

# షారూక్ వారసురాలి రాక కోసమే వెయిటింగ్



షారూఖ్ ఖాన్ కుమార్తె సుహానా తన పుట్టినరోజు సందర్భంగా ఆదివారం ఇన్ స్టాగ్రామ్ లో వరుస ఫోటోలు వీడియోలను షేర్ చేశారు. ఆమెకు శనివారం నాటికి 21 ఏళ్లు. ఆకుపచ్చ దుస్తులలో స్పెషల్ ఫోటోషూట్ ని సుహానా షేర్ చేశారు. గుండె ఎమోజీని జోడించి ట్వంటీ వన్ అని క్యాప్షన్ ఇచ్చారు.సుహానా అభిమానులు వ్యాఖ్యల విభాగంలో బర్త్ డే విషెస్ తెలిపారు. స్నేహితురాలు అనన్య పాండే ..షానయ కపూర్ ఈ ముగ్గురూ డాన్ నుండి వచ్చిన యే మేరా దిల్ పాటకు డ్యాన్స్ చేసిన పాత వీడియోను పంచుకున్నారు. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనన్య తల్లి భవానా.. మహీప్ కపూర్ .. జోయా అక్తర్ వంటివారు గుండె ఎమోజీలను షేర్ చేశారు.సుహానా అభిమాన సంఘాలు ఆమె పుట్టినరోజు వేడుకల నుండి మరిన్ని ఫోటోలు వీడియోలను పంచుకున్నాయి. ఒక ఫోటోలో సుహానా కేక్ కటింగ్ చేస్తున్నారు. మరొక వీడియోలో సుహానా బెలూన్లతో ఆడుకుంటూ కనిపించారు. ఇక ఈ రెండేళ్లలో పలువురు నటవారసులు సినీపరిశ్రమకు పరిచయం కావాల్సి ఉండగా కరోనా వల్ల అవన్నీ వాయిదా పడ్డాయి. సుహానా నటశిక్షణ కోసం అమెరికా వెళ్లాక వరుస లాక్ డౌన్లు ఇబ్బంది పెట్టిన సంగతి తెలిసిందే.






Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at :SEHASAI PRINTERS, D. 3-88, CHANRA TEATRE, GOSALA MAIN ROAD PENAMALURU MANDAL, DIST KRISHNA , ANDHRAPRADESH.,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com